వ్రజాయుధం ఆర్‌టిఐ చట్టం




మెయిన్‌లో

ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి



# ఇందిరమ్మ ఇల్లు రాలేదని వాటర్ ట్యాంక్ ఎక్కి నిరసన

## నిరసనకారులకు నచ్చజెప్పి ట్యాంక్ నుంచి కిందికి దింపిన ఏసిపి రమేష్



**ప్రజాపక్షం/ముత్తారం :** ఇల్లు లేని నిరుపేద గిరిజన కుటుంబానికి చెందిన మాకు ఒక్కఇందిరమ్మ ఇల్లు కూడా మంజూరు కాలేదని, అధికారులు విన్నవించిన కూడా పట్టించుకోవడం లేదని నిరసన తెలిపేందుకు మంగళవారం పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని అడవి శ్రీరాంపూర్ గ్రామపంచాయతీ ఆవరణముందు ఉన్న వాటర్ ట్యాంకు ఎక్కి సుమారు మూడు గంటల పాటు తమ నిరసన తెలిపారు.ఈ సందర్భంగా నిరసనకారులు మాట్లాడుతూ అడవి శ్రీరాంపూర్ గ్రామపంచాయతీ ఆవరణంలో గతంలో నిర్వహించిన గ్రామసభలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల లిస్టులో తమ పేర్లు ఉన్నాయని, ఇప్పుడు ఇందిరమ్మ గృహాల మంజూరు సంబంధించిన లిస్టులో నిరుపేదలమైన తమ పేర్లు లేవని అన్నారు. ఇదే విషయంపై ఎంపీడీవో సురేష్ దృష్టికి తీసుకువెళ్లినప్పటికీ సరియైన సమాధానం చెప్పడం లేదని దీంతో ఆగ్రహించిన గిరిజన కుటుంబానికి చెందిన 8 మందితో పాటు మరో ఇతర కులానికి చెందిన నలుగురు వాటర్ ట్యాంక్ ఎక్కి తమ నిరసన తెలుపుతూ తమకు ఇందిరమ్మ గృహాలు మంజూరు చేస్తేనే వాటర్ ట్యాంకు నుండి కిందికి దిగుతామని లేనియెడల తాము ఇక్కడే ఉంటామని నిరసన తెలిపారు. వాటర్ ట్యాంక్ ఎక్కి నిరసన దిగిన విషయాన్ని తెలుసుకున్న గోదావరిఖని ఏసిపి మడత రమేష్ సంఘటన స్థలానికి వచ్చి ఆందోళనకారులతో ఏసిపి మాట్లాడుతూ ఇలా ఆందోళన చేయడం సరికాదని అర్హులందరికీ విడుదలవారీగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తా రని అది అధికారులు చూస్తారని ఆందోళనకు దిగడం సరికాదని వారికి నచ్చజెప్పి ఎంపీడీవో కార్యాలయానికి తమ వెంట తీసుకువెళ్లి ఎంపీడీవో సురేష్ మాట్లాడించి అర్హులందరికీ న్యాయం జరిగేలా చూస్తామని ఎంపీడీవో సురేష్ తో మాట్లాడించడంతో ఆందోళనకారులు తిరిగి ఇండ్లలోకి వెళ్లిపోయారు.



## ఆర్చ్ డిబ్రాంచింగ్, ఫ్రోజెన్ ఎలిఫెంట్ ట్రంక్ పద్ధతులతో

# ప్రాణరక్షణ

### నాగయ్య ప్రాణరక్షణలో హైటెక్‌సిటీ యశోధ హాస్పిటల్ అద్భుతం




**ప్రజాపక్షం/కరీంనగర్‌టౌన్:**యశోధ హాస్పిటల్స్ హైటెక్ సిటీ బ్రాంచ్‌లో కరీంనగర్‌కు చెందిన 64 ఏళ్ల నాగయ్యకు అరుదైన గుండె రక్తనాళ శస్త్రచికిత్స విజయవంతమైందని సీనియర్ కన్సల్టెంట్ కార్డియో థొరాసిక్ సర్జన్ డాక్టర్ విక్రమ్ రెడ్డి ఐరా తెలిపారు. అయోర్టిక్ అర్చ్ వద్ద పెద్ద అనూరిజంతో ప్రాణాంతక స్థితిలో ఉన్న నాగయ్య నేరెల్ల అనే వ్యక్తిని ఆర్చ్ డిబ్రాంచింగ్, ఫ్రోజెన్ ఎలిఫెంట్ ట్రంక్ అనే అత్యంత క్లిష్టమైన పద్ధతుల ద్వారా కాపాడినట్లు పేర్కొన్నారు. మంగళవారం నగరంలోని యశోధ హాస్పిటల్ బ్రాంచ్‌లో ఏర్పాటు చేసి విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నాగయ్యకు నిరంతర దగ్గు, గొంతు బొంగురుబోవడం, ఛాతీ నొప్పి వంటి లక్షణాలు ఉన్నాయని తెలిపారు. పరీక్షల్లో అయోర్టిక్ అర్చ్ వద్ద పెద్ద సాక్యులర్ అనూరిజం ఉందని, ఇది చీలితే ప్రాణాలకే ప్రమాదమని గుర్తించామన్నారు. జూన్ 7న తమ బృందం ఈ అత్యంత క్లిష్టమైన శస్త్రచికిత్సను విజయవంతంగా పూర్తి చేసిందని వివరించారు. ఈ పద్ధతిలో రక్తనాళాన్ని పునరుద్ధరించి సాధారణ రక్తప్రవాహాన్ని పునరుద్ధరించవచ్చని, ఇది అత్యంత సాంకేతిక నైపుణ్యం, సమన్వయం అవసరమయ్యే ఆపరేషన్ అని తెలిపారు. శస్త్రచికిత్స అనంతరం రోగి వేగంగా కోలుకుని ఎలాంటి సమస్యలు లేకుండా జూన్ 12న డిశ్చార్జ్ అయ్యాడని వివరించారు. ఈ విజయానికి తమ కార్డియోథొరాసిక్, అనస్థీషియా, ఐసియు, నర్సింగ్ బృందాల సమిష్టి కృషి కారణమని చెప్పార. శస్త్రచికిత్స తర్వాత కోలుకున్న నాగయ్య మాట్లాడుతూ కొన్ని నెలలుగా రక్తపోటుతో పాటు దగ్గు, గొంతు బొంగురుపోవడం, ఛాతీ నొప్పి సమస్యలు వేధించాయని చెప్పారు. అనూరిజం ఉన్నట్లు తెలిసినప్పుడు తాను, తన కుటుంబం భయపడ్డామని పేర్కొన్నారు. డాక్టర్ విక్రమ్‌రెడ్డి ఐరా, డాక్టర్ శివశంకర్‌రెడ్డి తలపరెడ్డిలు ధైర్యం చెప్పారని వివరించారు. తాను ఆరోగ్యంగా మాట్లాడగలుగుతున్నానంటే యశోధ వైద్యుల శ్రద్ధ, నైపుణ్యమే కారణమని తెలిపారు. వారికి జీవితాంతం రుణపడి ఉంటానని భావోద్వేగంగా చెప్పారు. నాగయ్య కుమారుడు డాక్టర్ వంశీధర్ రెడ్డి యశోధ యాజమాన్యానికి, డాక్టర్లకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## హాస్టళ్లను ఆకస్మికంగా తనిఖీ చేసిన అదనపు కలెక్టర్



**ప్రజాపక్షం/చొప్పదండి:**చొప్పదండి పట్టణంలోని సమీకృతి బాలుర వసతి గృహం, ఎస్సీ సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహం, బాలికల గురుకుల పాఠశాలను మంగళవారం అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే ఆకస్మికంగా తనిఖీ చేశారు. వసతి గదులను, టాయిలెట్లను పరిశీలించారు. సమీకృత బాలుర వసతి గృహంలోని శిథిలావస్థలో ఉన్న భవనాలను వెంటనే తొలగించాలని, హాస్టల్‌లోని టాయిలెట్లకు సంబంధించిన మరమ్మత్తు పనులు వెంటనే పూర్తి చేయాలని హాస్టల్ వార్డెన్ సత్యనారాయణ, సంబంధిత ఎస్ఈని ఆదేశించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కీర్తి నాగరాజు, తహసీల్దార్ నవీన్ కుమార్, ఆర్ఐ శ్రీపాల్ సింగ్, ఎంపిడివో ఆర్.వేణుగోపాల్, ఎంపివో రాజగోపాల్‌రెడ్డి, మున్సిపల్ ఏఈ నరేష్, ఇంచార్జి సానిటరీ ఇన్స్పెక్టర్ ఎన్నం అంజయ్య, వార్డు అధికారులు, హాస్టల్ వార్డెన్‌లు పాల్గొన్నారు.

# పిల్లల ఎదుగుదల లోపాలపై అవగాహన

జగిత్యాల ప్రాజెక్ట్ సిడిపిఒ మమత



**ప్రజాపక్షం /జగిత్యాల రూరల్ :** జగిత్యాల జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జగిత్యాల ప్రాజెక్ట్ లోని టీచర్స్ అందరికీ పోలాస రైతువేదిక, అంబారిపేట రైతువేదిక, రాయికల్ మండల ప్రజా పరిషత్ ఆఫీసులో పోషణ భీ పదాయి భీ శిక్షణ కార్యక్రమంను ఈ నెల 16,17,18 మూడు రోజుల పాటు నిర్వహించడం జరుగుతుందని జగిత్యాల ప్రాజెక్ట్ సిడిపిఒ మమత తెలిపారు. ఈ సందర్భంగా సిడిపిఒ మమత మాట్లాడుతూ పుట్టిన ప్రతి బిడ్డకు పోషణ మరియు విద్య అవసరం అని తెలిజేయడం జరిగింది. దీనిలో భాగంగా బాల్యం ఆరంభ దశలో విద్య మరియు అభివృద్ధి అవసరం కాబట్టి ప్రతి బిడ్డకు మంచి పౌష్టికాహారం అందిస్తూ దానితో పాటు బిడ్డ అన్నిరకాల ఎదగ దానికి అన్ని అవకాశాలు కల్పిస్తూ బిడ్డ సమగ్ర అభివృద్ధికి మన వంతుగా మూడు సంవత్సరాల నుండి ఆరు సంవత్సరాల పిల్లలకు మంచి పౌష్టికాహారం అందిస్తూ దానితో పాటు బిడ్డ శారీరకంగా, మానసికంగా, సామాజికంగా ప్రిస్కూల్ కార్యక్రమాలు సక్రమంగా నిర్వహించాలని టీచర్లను ఆదేశించడం జరిగింది. టీచర్లని 10 మందిని ఒక గ్రూప్ చేసి మూడు సంవత్సరాల నుండి ఆరు సంవత్సరాలు ఉన్నప్పుడు వాళ్ళు ఏమేమి ఆటలు ఆడినారో, పాటలు పాడినారో, కథలు తెలుసుకున్నారో ప్రెజెంటేషన్ ద్వారా చిన్ననాటి జ్ఞాపకాలు గుర్తుచేసుకోవడం జరిగింది. ఈ మూడు రోజుల శిక్షణ కార్యక్రమంలో భాగంగా నవచేతన గురించి ( పుట్టిన అప్పటి నుండి మూడు సంవత్సరాల పిల్లలు), ఆధార్ శిల ( మూడు సంవత్సరాల నుండి ఆరు సంవత్సరాల పిల్లలు), ఐసిడిఎస్ జర్నీ గురించి, సాక్ష్యం అంగన్వాడి గురించి, పోషణ అభియాన్ గురించి, ఎర్లీ చైల్డ్ హుడ్ ఎడ్యుకేషన్ గురించి, అతి తీవ్ర, తీవ్ర లోప పోషణ ఉన్న పిల్లలను గుర్తించడం, వారికి ఎలాంటి పౌష్టికాహారం ఇవ్వాలో వివరించారు. మొదటి 1000 రోజుల ప్రాముఖ్యత గురించి, గ్రోత్ మానిటరింగ్ ప్రాముఖ్యత గురించి, దివ్యంగా పిల్లలు ప్రత్యేక అవసరాలు గల పిల్లలను ముందుగానే ఎలా గుర్తించాలి అనే విషయాలు అన్ని కూడా ప్రొజెక్టర్ ద్వారా పిపిటి మరియు వీడియోలు చూపించి టీచర్స్ అందరికి అర్థం అయ్యేటట్లు చెప్తున్నామన్నారు. ప్రి టెస్ట్, పోస్ట్ టెస్ట్ నిర్వహించి సర్టిఫికెట్స్ ఇవ్వడం జరుగుతుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల ప్రాజెక్ట్ సిడిపిఒ మమత, సూపర్వైజర్లులు భాగ్య, నిర్మల, రాజశ్రీ, షైనీ, లావణ్య, పద్మావతి, శ్రీలక్ష్మి, సువర్ణ, కవిత, స్వరూప, రాధ, పోషణ అభియాన్ కోర్డినేటర్ లక్ష్మణ్, అంగన్వాడి టీచర్లులు పాల్గొన్నారు.

## రాజన్న సేవలో ప్రముఖ సింగర్ వరం



**ప్రజా పక్షం/ వేములవాడ :** వేములవాడ శ్రీరాజ రాజేశ్వర స్వామివారిని ప్రముఖ తెలుగు గాయని వరం మంగళవారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి దర్శనానికి ముందుగా కోడె మొక్కులు చెల్లించుకున్నారు. అందరిని చల్లగా చూడు స్వామి అంటూ వేడుకున్నట్లు తెలిపారు. అర్చకులు ఆశీర్వదించి తీర్థప్రసాదాలు అందజేశారు.

# పిఆర్‌సిని వెంటనే అమలు చేయాలి

టిఆర్‌టిఎఫ్ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు బుర్ర కృష్ణ ప్రసాద్ గౌడ్



**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పి ఆర్ సి ని వెంటనే అమలు చేయాలని టిఆర్ టిఎఫ్ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు బుర్ర కృష్ణ ప్రసాద్ గౌడ్ ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం వేములవాడ మండల శాఖ ఆధ్వర్యంలో మండలంలోని వివిధ పాఠశాలల్లో టిఆర్టిఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా టిఆర్ టిఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బుర్ర కృష్ణ ప్రసాద్ గౌడ్, బోయన్న గారి నారాయణలు మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం గత కొన్ని సంవత్సరాలు గా పెండింగ్ లో ఉన్న 5 బకాయిలను విడుదల చేస్తూ, పిఆర్సి ని ప్రకటించాలన్నారు. డి ఎ అనేది ద్రవ్యోల్బణం కారణంగా పెరిగే జీవన వ్యయాన్ని భర్తీ చేయడానికి ఉద్యోగులకు చెల్లించే ఒక రకమైన భత్యం అన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్టిఎఫ్ వేములవాడ, సిరిసిల్ల మండల అధ్యక్షులు కోల వినయ్, పోతుగంటి రమేష్, ప్రధాన కార్యదర్శి పెరుక వెంకటేశ్వరరావు, బాబురాజు తదితరులు పాల్గొన్నారు.

## ధర్మారం స్వామి ఆలయం వద్ద సిసి కెమెరాలు ఏర్పాటు



**ప్రజాపక్షం / ఇబ్రహీంపట్నం:** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్ర శివారులోని ధర్మారం స్వామి ఆలయం వద్ద ఉత్సవ కమిటీ సభ్యులు సిసి కెమెరాలను మంగళవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు మాట్లాడుతూ మండల కేంద్రానికి చెందిన అక్షయ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు ఎస్. ప్రవీణ్ ఆధ్వర్యంలో సంస్థ సభ్యులు నాలుగు సిసి కెమెరాలను ఉత్సవ కమిటీ సభ్యులకు అందజేసినట్లు ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ అధ్యక్షుడు చింతకుంట శంకర్ మాట్లాడుతూ ఆలయ భద్రతకు నిఘా నేత్రాలు ఎంతో ఉపయోగపడతాయని దాతలు ఆలయ అభివృద్ధికి తోడ్పాటు అందించాలని కోరుతూ సిసి కెమెరాలు ఏర్పాటుకు ముందుకు వచ్చిన అక్షయ స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులకు ఉత్సవ కమిటీ తరుపున శంకర్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ వైస్ చైర్మన్ పడాల బాలరాజ్, సభ్యులు తీగల శ్రీధర్, టెక్నీషియన్ గజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ విమోచన దినోత్సవం అధికారికంగా నిర్వహించాలి

బిజెపి జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి



**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల :** సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినోత్సవం రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని బిజెపి రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి డిమాండ్ చేశారు. మంగళవారం బిజెపి జిల్లా కార్యాలయంలో సమావేశం నిర్వహించి ఆయన మాట్లాడారు. ఆగస్టు 15, 1947న భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చినా, దేశ నడిబొడ్డున ఉన్న తెలంగాణ ప్రాంతం మాత్రం నిజాం నియంతృత్వ, రజాకార్ల అకృత్యాల మధ్య నలిగిపోయిందన్నారు. నిజాం రాజ్యంలో వందేమాతరం అంటే నేరమైందని భారత్ మాతా కీ జై నినాదం శిక్షార్హం అయ్యిందన్నారు. భారత జాతీయ జెండా త్రివర్ణ పతాకం నిషేధమైందని తెలుగు భాష పరాయిదిగా మారింది పచ్చి మతోన్మాది ఖాసీం రజ్వీ నేతృత్వంలోని రజాకార్ల మూక అకృత్యాలు అన్నీ ఇన్నీ కావన్నారు. మనుషులను వరసలో నిలబెట్టి తుపాకీతో కాలుస్తూ, సామూహికంగా ఉరి తీయడం, మహిళలచే నగ్నంగా బతుకమ్మలు ఆడించడం హత్యలు, అత్యాచారాలు, ఆఘాయిత్యాలు, దోపిడీలు నిజాం రాజ్యంలో ప్రజలు ప్రత్యక్ష నరకాన్ని అనుభవించారన్నారు. ఇక్కడి స్వాతంత్ర్య పోరాటం, నిజాంను ఎదిరించిన యోధుల త్యాగాలు, పోరాటాలు నేటి తరానికి తెలియాలన్నా వారిని సముచితంగా స్మరించుకోవాలన్నా సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినోత్సవాలను అధికారికంగా నిర్వహించాలని 1998లో నాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ బిజెపి రాష్ట్ర శాఖ నిర్ణయించిందన్నారు. ఈ సమావేశంలో ఆడెపు రవీందర్,పొన్నాల తిరుపతిరెడ్డి, బర్కం లక్ష్మి, రాగుల రాజిరెడ్డి, దుమాల శ్రీకాంత్, కర్నే హరీష్,కాసుగంటి రాజు రావు, భాగయ్య, చందుపట్ల లక్ష్మిరెడ్డి, వివిధ మండలాల అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పాత్రికేయునికి పరామర్శ



**ప్రజాపక్షం / మల్లాపూర్ :** మండలానికి చెందిన ప్రముఖ పాత్రికేయుడు మన తెలంగాణ దినపత్రిక రిపోర్టర్ మిడిదొడ్డి మల్లేష్ రోడ్డు ప్రమాదంలో గాయపడగా, విషయం తెలుసుకున్న టియూడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్‌రావు మంగళవారం పరామర్శించారు. ఈ మేరకు వేంపల్లి లోని స్వగృహంలో నేరుగా కలిసి పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. వీరి వెంట జిల్లా ప్రధాన కార్యదర్శి సంపూర్ణచారి, కార్యవర్గ సభ్యులు తదితరులు ఉన్నారు.

## అర్కండ్ల వాగులో కొట్టుకుపోయిన వ్యక్తి

**ప్రజాపక్షం/శంకరపట్నం:** మండల పరిధిలోని అర్కండ్ల గ్రామంలో గల వాగులో మంగళవారం ఓ వ్యక్తి కొట్టుకుపోయిన ఘటన చోటు చేసుకుంది.స్థానికుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి శంకరపట్నం మండలంలోని అర్కండ్ల వాగును ఓ వ్యక్తి దాటే క్రమంలో ఇటీవల కురిసినభారీ వర్షాలకు వాగు ఉధృతంగా ప్రవహిస్తుండటంతో వరద ప్రవాహానికి వాగులో కొంత దూరం కొట్టుకుపోయి ఈదుకుంటూ ఒడ్డుకు చేరాడు. కాగా వాగులో కొట్టుకుపోయిన వ్యక్తికి మతిస్థిమితం లేదని స్థానికులు తెలిపారు.ఈత రావడంతో ప్రాణ పాయం తప్పిందని లేకుంటే ప్రాణాలు కోల్పోయే పరిస్థితి ఉండేది అని అధికారులు వెంటనే స్పందించి వాగు హై లెవల్ వంతెన నిర్మించాలని గ్రామస్థులు కోరుతున్నారు.

## సింగరేణి క్రీడల్లో కబడ్డీ పోటీలు ప్రారంభం



**ప్రజాపక్షం / మందమర్రి :** సింగరేణి 61వ వార్షిక క్రీడల్లో భాగంగా మందమర్రి ఏరియా వర్క్ పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఔట్‌డోర్ కబడ్డీ పోటీలు మంగళవారం ప్రారంభమయ్యాయి. క్రీడా పోటీల ప్రారంభోత్సవానికి ఎఐటియుసి నాయకులు శైలేంద్ర సత్యనారాయణ, విజయ ప్రసాద్, రమేష్ ముఖ్య అతిథులుగా హాజరై క్రీడాకారులను ప్రోత్సహించారు.వారు మాట్లాడుతూ సింగరేణి ప్రతి ఏడాది ఉద్యోగుల కోసం క్రీడలను నిర్వహించడం గొప్ప సంప్రదాయమని పేర్కొన్నారు. ఈ పోటీల ద్వారా ప్రతిభావంతులైన క్రీడాకారులు కోల్ ఇండియా స్థాయిలో బహుమతులు సాధించి సంస్థకు పేరు తీసుకొస్తున్నారని ఆకాంక్షించారు. యువ ఉద్యోగులు క్రీడల్లో చురుకుగా పాల్గొని తమ ప్రతిభను మెరుగుపరచుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎం. కార్తీక్, శివకృష్ణ, శాఖ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయుడికి ఘన సన్మానం



**ప్రజాపక్షం / జన్నారం :** తెలంగాణ రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుడిగా అవార్డు పొందిన దాముక కమలాకర్‌ను మంగళవారం జన్నారం మండల మాల మహానాడు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. మండలంలోని కిష్టాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో కమలాకర్ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్నారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా ఉపాధ్యక్షులు జక్కుల సురేష్, మండల అధ్యక్షులు దాముక కరుణాకర్, అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షులు చిట్టిమల్ల భరత్‌కుమార్, మేకల మాణిక్యం, కోడి ఇసాక్, సామల లక్ష్మీరాజం, కట్టికోల మహేష్, సారధి సురేష్, ముల్కల్ల ప్రభాకర్, అల్లాటి రాజన్న, తోకల ఎల్లయ్య, కామిల్ల గంగన్న, మంత్రి రాజ్, మంత్రి అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎద్దు దాడిలో వృద్ధుడు మృతి

**ప్రజాపక్షం / బెల్లంపల్లి :** బెల్లంపల్లి నియోజకవర్గంలోని తాళ్ళగురిజ పరిధిలో గల రవీంద్ర నగర్‌లో విషాదం చోటుచేసుకుంది. బాలభారతి పాఠశాల ఎదుట మంగళవారం ఉదయం ఎద్దు దాడికి గురైన వృద్ధుడు రాజారాం (69) మృతి చెందారు. తాళ్ళగురజాల ఎస్‌ఐ రామకృష్ణ తెలిపిన వివరాల ప్రకారం, జంగపల్లి గ్రామానికి చెందిన రాజారాం పని నిమిత్తం రవీంద్ర నగర్‌కు రాగ అకస్మాత్తుగా ఓ ఎద్దు ఆయనపై దాడి చేసి కడుపులో పొడిచి దూరంగా విసిరేయడంతో పక్కనే ఉన్న కరెంటు స్తంభానికి తగిలి కింద పడడంతో తీవ్ర గాయాలయ్యాయని తెలిపారు. ఎద్దు దాడిలో గాయపడిన రాజారాంను తక్షణమే కుటుంబ సభ్యులు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ మృతి చెందాడని వైద్యులు ధృవీకరించడం జరిగిందని, మృతుడి భార్య లక్ష్మి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టామని ఎస్‌ఐ వెల్లడించారు.

# అంబేద్కర్ విగ్రహావిష్కరణ చేయడం తప్పా..?

**ప్రజల కోసం ప్రాణాలు ఇవ్వడానికైనా సిద్ధమే**
**దాడులు పునరావృతం అయితే ప్రజలే మిమ్మల్ని తరిమికొడుతరు**
**మంథని మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ పుట్ట శైలజ**



**ప్రజాపక్షం/ముత్తారం/మంథని:** కమాన్‌పూర్ మండలం పెంచికల్‌పేట గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించడం మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ చేసిన తప్పా అని మాజీ మున్సిపల్ చైర్మన్ పుట్ట శైలజ ప్రశ్నించారు. మంగళవారం మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఇంటిపై కాంగ్రెస్ నాయకులు చేసిన దాడిని ఆమె తీవ్రంగా ఖండిస్తూ మీడియాతో మాట్లాడారు. నియోజకవర్గంలో మంథని ఎమ్మెల్యే కేవలం తనతండ్రి శ్రీపాదరావు విగ్రహాలు మాత్రమే పెట్టుకుంటామని, ఇంటింటికి తన తండ్రి విగ్రహాలు ఇస్తామంటామని ఇంకా ఎవరి విగ్రహాలు ఉండవద్దనే ఆలోచనతో తమ ఇంటిపై కార్యకర్తలను పురమాయించి దాడి చేయించాడని ఆమె ఆరోపించారు. అధికారంలోకి వచ్చిన రెండేళ్ల గడవక ముందే ఇంతలా దాడికి పాల్పడితే మరో రెండేళ్లు ఎలా గట్టెక్కుతుందని మనం చూడాల్సిన పరిస్థితులు ఇక్కడ నెలకొన్నాయని అన్నారు. ఏసీపీ, సీఐలు దగ్గరుండి మరీ దాడి చేయించారని, అంబేద్కర్ విగ్రహం అవిష్కరించి 24గంటలు గడవకముందే మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఇంటిపై దాడికి దిగడం ఎంత అరాచకమో ప్రజలు ఆలోచన చేయాలన్నారు. తాము బ్రతికినా చచ్చినా ఇక్కడే ఉంటామని, శ్రీధర్‌బాబు చంపినా ఇక్కడే చచ్చిపోతామని, మంథని ప్రజలకు సేవ చేయడం కోసమే నిరంతరం బార్యాభర్తలం కృషి చేస్తామన్నారు. రైతులు ఒకవైపు యూరియా కోసం అల్లాడ తుంటే వారి కష్టాలు తీర్చాల్సిన అధికార పార్టీ నాయకులు ఇలా దాడులకు దిగడం అమానుషమన్నారు. ఇప్పటి వరకు నియోజకవర్గంలో అనేక విగ్రహాలను ఆవిష్కరించామని, ఏ ఒక్క విగ్రహాన్ని శ్రీధర్‌బాబు ముట్టుకోలేదని, బహుజనులంటే ముట్టుడా అని ఆమె ప్రశ్నించారు. దాడులకు దిగడం కాదు దమ్ముంటే మేము పెట్టిన పీవీ, చాకలి ఐలమ్మ, జగ్జీవన్‌రాం, గుండానాగరాజు విగ్రహాలకు పూలదండలు ఎమ్మెల్యేతో వేయించాలన్నారు. బహుజనులంతా అన్ని విగ్రహాలను ముట్టుకోవాలని పోరాటం చేయాలని ఆమె హితవుపలికారు. మా సారువాళ్ల నాన్నను అన్నాడు మేము ఊరుకోమని అంటున్న నాయకుల నాన్నను ఏమీ అనలేదు కదా అని ఆమె ప్రశ్నించారు. ప్రజలకు అచ్చిన 420హమీలను అమలు చేయాలనే ఆలోచన చేయాలే తప్ప ఇలా మహనీయుల విగ్రహాలను అవిష్కరిస్తే దాడులకు పాల్పడటం సరికాదన్నారు. ఇలాంటి దాడులు పునరావృతం అయితే ప్రజలే మిమ్మల్ని తరిమికొడుతారని ఆమె ఈసందర్భంగా స్పష్టం చేశారు.

## విలీనం కాదు... విమోచనమే...!

**బీజేపి జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్**



**ప్రజాపక్షం / చందుర్తి :** సెప్టెంబర్ 17 తెలంగాణా విలీనదినోత్సవం కాదు ముమ్మాటికి విమోచన దినోత్సవమని బీజేపి జిల్లా ప్రధాన కార్యదర్శి సిరికొండ శ్రీనివాస్ అన్నారు.మంగళవారం ఆయన మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత దాదాపు ఏడాది కాలానికి పైగా తెలంగాణ ప్రజలు నిజాం నిరంకుశత్వ పాలన లో మగ్గిపోయారని , ఖాసీం రజ్వీ అనే నరరూప రాక్షసుని నాయకత్వం లో నిజాం రజాకార్లు తెలంగాణా లో విధ్వంసం సృష్టించి అనేక మందిని పొట్టన పెట్టుకున్నారన్నారు.ఆపరేషన్ పోలో తో సర్దార్ వల్లభాయ్ పటేల్ నిజాం పాలననుండి తెలంగాణా ప్రాంతానికి విముక్తి కల్పించారని , కావున సెప్టెంబర్ 17 ను తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం ముమ్మాటికి విమోచన దినోత్సవంగా అధికారికంగా జరపాలని డిమాండ్ చేశారు.

## ఉచిత మెగా వైద్య శిబిరానికి అనూహ్య స్పందన




**ప్రజాపక్షం/ముత్తారం/మంథని :** మంథని మున్సిపాలిటీ పరిధిలోని ఆదిత్య హాస్పిటల్ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా ఉచిత వైద్య శిబిరానికి అనూహ్య స్పందన లభించింది. మంగళవారం మంథని పటేల్ ఐ కేర్ హాస్పిటల్, కరీంనగర్ సన్ రైజ్ ఆసుపత్రి వైద్యులు ఈ శిబిరంలో పాల్గొన్నారు.ఈ వైద్య శిబిరంలో ఉచితంగా బీపీ, షుగర్, ఈసీజీ, సీబీపీ, కంటి పరీక్షలు చేసి, మందులు కూడా ఉచితంగా పంపిణీ చేశారు. దాదాపు 400 మంది హాజరై ఈ వైద్య శిబిరాన్ని వినియోగించుకున్నట్లు అదిత్య హాస్పిటల్ యాజమాన్యం తెలిపారు.

## అక్రమంగా నిర్మించిన గోడ కూల్చివేత



**ప్రజాపక్షం/ముత్తారం :** పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని సీతంపేట గ్రామంలోని ప్రభుత్వ భూమిని ఆక్రమించి ప్రహరి గోడను నిర్మించిన ఘటన కలకలం రేపింది.ఇదే గ్రామానికి చెందిన అన్నం రాజమల్లు కి పలుమార్లు నోటీసులు ఇచ్చినా పట్టించుకోకుండా తిరిగి ప్రహరి గోడ నిర్మించడంతో గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ విషయాన్ని ఎంపీడీవోకు ఫిర్యాదు చేసిన గ్రామస్తుల ఆందోళనపై చర్యలు తీసుకున్నారు. మంగళవారం రామగిరి ఎస్ఐ శ్రీనివాస్,ముత్తారం ఎంపీడీవో సురేష్ ఆధ్వర్యంలో అక్రమంగా నిర్మించిన ప్రహరి గోడను ట్రాక్టర్ సహాయంతో కూల్చివేశారు. అధికారుల ప్రత్యేక చొరవతోప్రభుత్వ భూమి రక్షించబడిందంటూ గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

## విద్యార్థులు లక్ష్యంతో చదవాలి

**గోదావరిఖని ఏసిపి మడత రమేష్**



**ప్రజాపక్షం/ముత్తారం :** విద్యార్థులు లక్ష్యంతో చదవాలని గోదావరిఖని ఏసిపి మడత రమేష్ అన్నారు. పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని అడవి శ్రీరాంపూర్ పాఠశాలను మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఏసీపి రమేష్ పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడారు. విద్యార్థులు టీవీలకు, సెల్ ఫోన్ లకు విద్యార్థులు దూరంగా ఉంటేనే మంచి భవిష్యత్తు ఉంటుందని, అదేవిధంగా విద్యార్థులు లక్ష్యం అంటే జీవితంలో ఒక గమ్యాన్ని నిర్దేశించుకొని, దానిని చేరుకోవడానికి ప్రణాళికతో చదవాలని అన్నారు. పాఠశాలలో నిర్వహిస్తున్న ఏఐ పాఠాలు ఎలా ఉన్నాయి అంటూ విద్యార్థులను పలు ప్రశ్నలు అడుగుతూ కాసేపు బడిపంతులు అయ్యారు ఏసిపి రమేష్ ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఓదెలు తోపాటు అధ్యాపకులు ఉన్నారు

విద్యార్థులకు తెలుగు వ్యాసంపై పోటీపరీక్ష గోదావరిఖని ఏసిపి రమేష్ : ముత్తారం మండలంలోని అడవి శ్రీరాంపూర్ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు పూర్తిస్థాయిలో తెలుగులో వ్యాసంపై పోటీ పరీక్ష నిర్వహించాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఓదెలు కి సూచించారు. ఈ పోటీలలో చక్కగా పూర్తిస్థాయిలో తెలుగులో వ్యాసం రాసిన విద్యార్థికి ప్రథమ బహుమతిగా వేయి రూపాయల నగదును తమ అందిస్తామని ఏసిపి తెలిపారు.

## ఆర్నకొండలో బిజెపి సంబరాలు



**ప్రజాపక్షం/చొప్పదండి:** చొప్పదండి నియోజకవర్గ ప్రజల దశాబ్దాల కల ఎట్టకేలకు నెరవేరింది. ఆర్నకొండ నుంచి మల్యాల క్రాస్ రోడ్డు వరకు 30 కిలోమీటర్ల మేర ఉన్న సింగిల్ రోడ్డును డబుల్ రోడ్డుగా మార్చి కొత్తగా నిర్మించడానికి కేంద్ర ప్రభుత్వం రూ.50 కోట్లు మంజూరు చేసింది. కేంద్ర రహదారుల మౌలిక వసతుల నిధుల నుంచి మంజూరీ లభించడంతో చొప్పదండి రూరల్ మండల బిజెపి శాఖ అధ్యక్షుడు మొగిలి మహేష్ ఆధ్వర్యంలో నాయకులు, స్థానికులు టపాసులు పేల్చి మిఠాయిలు పంచి సంబరాలు నిర్వహించారు. గతంలో ఈ రోడ్డు అధ్వాన్నంగా ఉండడం వల్ల ప్రజలు పడుతున్న కష్టాలు తీరనున్నాయని హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు సింగిరెడ్డి కృష్ణారెడ్డి మాట్లాడుతూ ఈ రోడ్డు నిర్మాణం వల్ల సమీప గ్రామాల ప్రజల రవాణా సమస్యలు తీరుతాయని, గోపాలరావుపేట ఒక వాణిజ్య కేంద్రంగా అభివృద్ధి చెందే అవకాశం ఉందని తెలిపారు. జాలపల్లి, ధర్మారం, చొప్పదండి మండలాల ప్రజలు రామడుగు, పెగడపల్లి, మల్యాల, జగిత్యాల వంటి పట్టణాలకు , కొండగట్టు, వేములవాడ వంటి పుణ్యక్షేత్రాలకు సులభంగా ప్రయాణించవచ్చని పేర్కొన్నారు. రైతులు తమ పంట ఉత్పత్తులను తరలించడానికి, విద్యార్థులు, ఉద్యోగులు, వ్యాపారులు ప్రయాణించడానికి ఈ రోడ్డు ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు. తాజా మాజీ సర్పంచ్ గుంట రవి, నాయకులు సింగిరెడ్డి భూమిరెడ్డి, మొగిలి సారయ్య, మావురం సుదర్శన్ రెడ్డి, బైరగోని కిట్టు గౌడ్, విలాసాగరం అంజయ్య, బద్దెనపల్లి రాజేందర్, దామెర మధుసూధన్ రెడ్డి, సింగసాని కనుకయ్య, గసికంటి రవి, గొల్లపల్లి మునీందర్, దీకొండ శంకర్, మేకలరాములు, మల్లేశం, వెంకటేష్, దూసచిరంజీవి, పరశురాం, అశోక్, ఇరుకుల్ల రాజు,బాబు, తమ్ముడిరాజు తదితరులున్నారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**ప్రజాపక్షం/వీణవంక:** వీణవంక మండలంలో ఇటీవల అనారోగ్యానికి గురైన వారికి రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన 14 గ్రామాలకు చెందిన 28 మంది లబ్ధిదారులకు రూ.11 లక్షల 81 వేల 500 చెక్కులను హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జి ఒడితల ప్రణవ్ బాబు చేతుల మీదుగా అందజేశారు. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఎక్కటి రఘుపాల్‌రెడ్డి, ఎండి సాహెబ్ హుస్సేన్, మాజీ సర్పంచ్‌లు గంగాడి తిరుపతిరెడ్డి, పంజాల సతీష్, కర్ర తిరుపతి రెడ్డి, మేకల ఎల్లారెడ్డి, చిన్నాల ఐలయ్య, ధర్మకర్త జున్నుతుల మధుకర్‌రెడ్డి, నాయకులు చదువు జైపాల్ రెడ్డి, కట్కూరి ఉపేందర్ రెడ్డి, గెల్లు శ్రీనివాస్, కంకణాల జగదీశ్వర్ రెడ్డి, మసాడి చొక్కారావు, ఆలె మధుసూదన్, గ్రామ అధ్యక్షులు ఎల్కపల్లి లక్ష్మణ్, మంతెన లక్ష్మీ నారాయణ, చింతల నాగరాజు, ముసిపట్ల శశిధర్, చేపూరి రాజు, కర్ర కుమార్ తదితరులున్నారు.

## ఆత్మహత్యకు యత్నించిన వృద్ధుడు క్షేమం

**జిల్లా వైద్యాధికారి డాక్టర్ రజిత**



**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల :** తమను కొడుకు, కోడలు పట్టించుకోవడం లేదంటూ జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో ఆత్మ హత్యకు యత్నించిన వృద్ధుడు క్షేమంగా ఉన్నట్లు జిల్లా వైద్యాధికారి డాక్టర్ రజిత ఒక ప్రకటనలో తెలిపారు. రుద్రంగి గ్రామానికి చెందిన అజ్మీరా విఠల్, తన భార్య తో కలిసి సోమవారం ప్రజావాణి కార్యక్రమానికి వచ్చారు. తనను, తన భార్యను కొడుకు, కోడలు పోషించడం లేదంటూ గడ్డి మందు తాగాడు. వెంటనే స్పందించిన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆ వృద్ధుడిని తన వాహనంలో జిల్లా కేంద్రంలోని గవర్నమెంట్ జనరల్ ఆసుపత్రికి హుటాహుటిన తరలించాలని సూచించారు. వైద్యులు ఐ సీ యూ లో ఉంచి వైద్యం అందిస్తున్నారు. ప్రస్తుతం ఆ వృద్ధుడి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని, బీపీ, పల్స్ బాగానే ఉన్నాయని డీఎంహెచ్ఓ తెలిపారు. ఆరోగ్య బులిటెన్ విడుదల చేశారు.

## ఆకట్టుకున్న మండల స్థాయి టిఎల్ఎం మేళా



**ప్రజాపక్షం/వీణవంక:** వీణవంక మండలంలోని వివిధ ప్రాథమికోన్నత పాఠశాలల నుంచి తెలుగు, ఇంగ్లీష్, గణితం, పరిసరాల విజ్ఞానం సబ్జెక్టులను బోధించడానికి అవసరమైన బోధనోపకరణాలను మండల పరిధిలోని ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు అద్భుతంగా తయారు చేశారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కోర్కల్‌లో నిర్వహించిన మండల స్థాయి టిఎల్ఎం మేళాకు ముఖ్య అతిధిగా మండల విద్యాశాఖ అధికారి సుద్దాల శోభారాణి హాజరై మాట్లాడారు. విద్యార్థులకు పాఠ్యాంశాలు సులువుగా అర్థం కావడానికి లో కాస్ట్, నో కాస్ట్‌తో తయారుచేసిన బోధనోపకరణాలు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. ఉపాధ్యాయులను అభినందించారు. న్యాయ నిర్ణేతలుగా తిరుపతిరెడ్డి, అమరేందర్, శ్రీకాంత్‌లు వ్యవహరించారు. కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు అశోక్ రెడ్డి, శ్రీనివాస్, మండలంలోని ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు శ్రీకాంత్, చంద్రశేఖర్ రావు, కరుణాకర్‌రెడ్డి, నాగిరెడ్డి, మధు, జ్యోతి, విమల, శారద, పద్మావతి, పుష్పలత తదితరులున్నారు.

# మాజీ ఎమ్మెల్యే ఇల్లు ముట్టడించిన కాంగ్రెస్ నాయకులు




**ప్రజాపక్షం/ముత్తారం/మంథని :** మంథని నియోజక వర్గ కేంద్రంలోని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు ఇంటిని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మంగళవారం ముట్టడించారు.కమాన్ పూర్ మండలంలోని పెంచికల పేట్ గ్రామంలో అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ అనంతరం పుట్ట మధు స్వర్గీయ శ్రీపాద రావుపై, రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు పైన చేసిన వ్యాఖ్యలకు నిరసనగా పుట్ట మధు ఇంటి ఎదుట ధర్నా చేపట్టారు. అనంతరం అంబేద్కర్ చౌరస్తా వరకు పుట్ట మధుకు వ్యతిరేకంగా నినాదాలు చేసుకుంటూ అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాలలు వేశారు. అలాగే శ్రీపాదరావు విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా మంథని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అయిలి ప్రసాద్, శశిభూషణ్ కాచే, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కుదుదుల వెంకన్న, పాక్స్ చైర్మన్ కొత్త శ్రీనివాస్, మాజీ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎరుకల ప్రవీణ్, మాజీ ఎంపీపీ కొండ శంకర్, జిల్లా కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఇంచార్జ్ ఆరెల్లి కిరణ్ మాట్లాడుతూ పుట్ట మధుకు రాజకీయ బిక్ష పెట్టిన శ్రీపాద రావు పై చేసిన వ్యాఖ్యలను ఖండించారు. శ్రీపాద రావు మంథని నియోజకవర్గ అభివృద్ధి కోసం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభ ప్రతినిధిగా ఆ పదవికి వన్నె తెచ్చి దేశంలోనే ఒక గొప్ప స్పీకర్ గా వారు పేర్కొన్నారు. మంథని నియోజకవర్గ ప్రజలు శ్రీపాదరావు ని మూడుసార్లు, శ్రీధర్ బాబుని ఐదు సార్లు ఈ ప్రాంత ప్రజలు గెలిపించారు.దుద్దిల్ల శ్రీధర్ బాబు నిత్యం ప్రజల్లో ఉంటూ ఈ ప్రాంతంలో ఉన్న ప్రజా సమస్యలు పరిష్కరిస్తూ అంబేద్కర్ అందించిన రాజ్యాంగం ద్వారా ఈ ప్రాంతంలో ఉన్నటువంటి బడుగు బలహీనవర్గాల అభ్యున్నతి కోసం వారందరినీ సమానంగా చూస్తూ ఈ ప్రాంత అభివృద్ధి కోసం దళిత బహుజనుల అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారు అని తెలిపారు. రాబోయే రోజులలో ఈ ప్రాంతంలో ఉన్న శ్రీపాద రావు విగ్రహాలు కూలుస్తామని మాట్లాడడం సిగ్గుచేటని అన్నారు. గతంలో కవిత ఎమ్మెల్యే టికెట్ ఇప్పిచ్చినప్పుడు వారిని తన సొంత అక్క అని అన్న మధు, బహిష్కరించిన తరువాత ఆమెపై విమర్శలు చేసి, కపట బుద్ధి ప్రజలందరికీ తెలిసిందని అన్నారు. లాయర్ వామన్ రావు దంపతుల హత్య కేసులో సిబిఐ కి విచారణలో భాగోతం బయటపడుతుందని భయంతో నోటికి వచ్చినట్టు మాట్లాడతున్నావని సిబిఐ త్వరలోనే విచారణ జరిపి నిన్ను కటకటాలకు పంపిస్తుందని ఈ సందర్భంగా వారు తెలిపారు. ఇంకోసారి శ్రీపాద రావు పైన, శ్రీధర్ బాబు పైన, శ్రీను బాబు పైన అనుచిత వాక్యాలు చేస్తే కోరుకునేది లేదని అని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు,మాజీ ప్రజాప్రతినిధులు,యూత్ కాంగ్రెస్ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు,అన్ని విభాగాల నాయకులు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

## పిఆర్‌సి అమలుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి

### డిటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు మల్కరామకృష్ణారావు



**ప్రజాపక్షం/రామగిరి :**పిఆర్సి అమలుకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలి అని డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు మల్క రామకృష్ణారావు అన్నారు.ఈ మేరకు మంగళవారం డిటిఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని వివిధ పాఠశాలల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షన్ ధరలకు ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి జరగవలసిన పిఆర్సి గడువు ముగిసిన రెండు సంవత్సరాలు పూర్తయినప్పటికీ నేటికీ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆరోపించారు. అలాగే పదోన్నతులతో ఉపాధ్యాయుల ఖాళీలను తక్షణమే తిరిగి పదోన్నతులు కల్పించాలని పరిమితి లేని ఉచిత నాణ్యమైన వైద్యం అందించాలని హెల్త్ కార్డులు మంజూరు చేయాలని పెండింగ్ లో ఉన్న అన్ని రకాల బిల్లులను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు 010 పద్దు కింద వేతనాలు చెల్లించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు శంషుద్దీన్ ఆడిట్ కమిటీ కన్వీనర్ మల్లేశ్వరరావు, మండల అధ్యక్షుడు సదయ్య, ప్రధాన కార్యదర్శి రాజు,రమేష్,తదితరులు పాల్గొన్నారు.

## స్టాఫ్, వర్కర్స్ ఫెడరేషన్ ఆవిర్భావ దినోత్సవం



**ప్రజాపక్షం/ముత్తారం/మంథని :** స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ 47వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని మంథని ఆర్టీసీ బస్ డిపో వద్ద జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగాడిపో అధ్యక్షుడు పల్లెర్ల ఆంజనేయులు జెండాను ఆవిష్కరించారు. అనంతరం సీఐటీయూ నాయకులు బూడిద గణేష్ మాట్లాడుతూ 47 సంవత్సరాలుగా కార్మికుల సమస్యలను ఎస్ డబ్ల్యూఎఫ్ పరిష్కరిస్తూ అండగా నిలుస్తోందని కొనియాడారు. ఎస్ డబ్ల్యూ ఎఫ్, సీఐటీయూ పూర్తి మద్దతు ఇస్తుందని హామీ ఇచ్చారు.

## ఉపాధ్యాయులకు ఘన సన్మానం



**ప్రజాపక్షం/ముత్తారం:**పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని 12 మంది ఉత్తమ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ముత్తారం మండలంలోని మోడల్ పాఠశాల, జూనియర్ కళాశాలలో మంగళవారం ఘన సన్మానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రంలో మండల విద్యాశాఖ అధికారి హరిప్రసాద్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల కృషిని గౌరవించడం, వారి అంకితభావానికి గుర్తింపు ఇవ్వడం లక్ష్యంగా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయురాలు కృష్ణవేణి ఉత్తమ ఉపాధ్యాయురాలు గా అవార్డును అందుకున్న వారిని ఘనంగా సన్మానించారు.అలాగే కార్యక్రమానికి అతిథులుగా ప్రిన్సిపాల్ డా. సంతోష్ కేసరి, ప్రధాన అతిథులుగా ఎంపీడీఓ సురేష్, లక్ష్మి రాజం, దాసరథి రాంబాబు తోపాటు ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు, ఉపాధ్యాయులను సత్కరించారు.

## జినల్ స్థాయి షటిల్, టి.టి. పోటీలు ప్రారంభం



**ప్రజాపక్షం /రామగిరి :** రామగుండం3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలోని వర్క్ పీపుల్ స్పోర్ట్స్ & గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణంలోని సి.ఈ.ఆర్ క్లబ్ నందు ఆర్.జి3, ఎ.పి.ఎ, భూపాలపల్లి ఏరియాల క్రీడాకారుల మధ్య రీజినల్ స్థాయి షటిల్ బ్యాట్మెంటన్, ట్మెంటన్ టెన్నిస్ పోటీలను నిర్వహించారు. ఈ పోటీలను రామగుండం3 ఏరియా ఇంజినీర్ వై.వి.శేఖర్ బాబు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి సంస్థ ఉద్యోగుల కోసం నిర్వహిస్తున్నటువంటి సంక్షేమ కార్యక్రమాల్లో భాగంగా ప్రతి సంవత్సరం వివిధ క్రీడలలో పోటీలను నిర్వహిస్తుందన్నారు. కావున నిత్యం ఉద్యోగులు సాధన చేస్తూ, నైపుణ్యం సాధిస్తూ ముందుకెళ్లాలన్నారు. అంతేకాకుండా కంపెనీ స్థాయి, కోల్ ఇండియా స్థాయిలలో నిర్వహించు పోటీలలో నైపుణ్యాన్ని ప్రదర్శించి మన రీజియన్ పేరు నిలబెట్టాలని కోరారు.ఈ కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు ఎం.రామచంద్ర రెడ్డి, బెల్లం శ్రీనివాస్, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, డివైపిఎం వి.సునీల్ ప్రసాద్, గౌరవ కార్యదర్శి సాయి స్వరూప్, స్పోర్ట్స్ సూపర్వైజర్ పర్సా శ్రీనివాస్, స్పోర్ట్స్ కోఆర్డినేటర్ జవ్వాజి అంజయ్య, ఇతర నిర్వాహకులు,క్రీడాకారులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ ఓజోన్ పొర పరిరక్షణ దినోత్సవ వేడుకలు



**ప్రజాపక్షం/పెద్దపల్లి టౌన్:** అంతర్జాతీయ ఓజోన్ పొర పరిరక్షణ దినోత్సవం సందర్భంగా గాయత్రి డిగ్రీ అండ్ పీజీ కళాశాల సైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ ఓజోన్ పొర పరిరక్షణ దినోత్సవం జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఓజోన్ పొర యొక్క ప్రయోజనాలను, ఓజోన్ పొర క్షీణత, ఓజోన్ పొర క్షీణతకు గల కారణాలకు సంబంధించిన నమూనాలను, ఛార్ట్స్ ను తయారుచేసి వివరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో అల్లెంకి శ్రీనివాస్ మాట్లాడుతూ ఓజోన్ పొర అనేటువంటిది వర్షం మరియు ఎండాకాలంలో ఒక గొడుగు మనల్ని ఎలా కాపాడుతుందో ఓజోన్ పొర కూడా సూర్యుని నుండి వచ్చే యూవి కిరణాలను భూమి మీద పడకుండా కాపాడుతుందని అలాగే ఓజోన్ పొర క్షీణతకు గల కారణాలను నివారణ మార్పులను విద్యార్థులకు వివరించారు. నమూనాలు ప్రదర్శించిన విద్యార్థులకు బహుమతులు ప్రధానోత్సవం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ అల్లెంకి శ్రీనివాస్ ప్రిన్సిపల్ జే. రవీందర్ మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## కిక్ బాక్సింగ్ పోటీలలో విద్యార్థుల ప్రతిభ





**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** వరంగల్ ఇండోర్ స్టేడియంలో నిర్వహించినఖైలో ఇండియా కిక్ బాక్సింగ్ లీగ్ పోటీలలో పెద్దపల్లి మండలం బ్రాహ్మణపల్లి శ్రీ ఆదర్శ యుపిఎస్ స్కూల్ విద్యార్థినిలు పాల్గొని ప్రతిభ కనబరిచి ప్రశంస పత్రాలు సాధించారు. వీరిలో కే.వర్షిని, వై. శాన్వి, ఎం.కృతిక, ఎస్. శ్రీహిత, పి. శాన్వి, జై. వర్షిత కిక్ బాక్సింగ్ లో అద్భుత నైపుణ్యం ప్రదర్శించారు. పాఠశాలలో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రతిభ కనబరిచిన విద్యార్థినులను ఆదర్శ స్కూల్ కరస్పాండెంట్ చిప్ప భాస్కర్, ప్రిన్సిపాల్ సుజాత, కిక్ బాక్సింగ్ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి రామాంజనేయులు, హనుమకొండ జిల్లా ప్రెసిడెంట్ బండారి సంతోష్, పెద్దపెల్లి జిల్లా కిక్ బాక్సింగ్ ఇంచార్జ్ కర్ర వెంకటేష్ అభినందించారు. మరింత ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు.

## ప్రగతి విద్యాసంస్థల అధినేత కేశవరెడ్డికి ఘన సన్మానం



**ప్రజాపక్షం/రామగిరి :** రామగిరి మండలంలోని సెంటినరీ కాలనీకి చెందిన ప్రగతి విద్యా సంస్థల అధినేత మరియు జిల్లా ట్రస్మ అధ్యక్షులు అబ్బు కేశవరెడ్డి కి ఘన సన్మానం ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎన్నుకో బడినటువంటి కేశవరెడ్డి ఘనంగా శాలువాతో కమాన్ పూర్ మండల కేంద్రంలో గల ప్రైవేట్ పాఠశాల కంఫర్ట్ గ్రామర్ మరియు ఆపిల్ కిడ్స్ పాఠశాల యజమాన్యం ఆర్నకొండ వినయ్ కుమార్ మరియు చదువు వెంకట్ రెడ్డిఘనంగా సత్కరించారు.గత 30 సంవత్సరాల నుండి విద్యారంగానికి చేస్తున్న సేవ లను గుర్తించి పెద్దపెల్లి జిల్లా కలెక్టర కోయ శ్రీ హర్ష మరియు జిల్లా విద్యాధికారి మాధవి కి కృతజ్ఞతలు తెలియజేస్తూ కేశవ రెడ్డి విద్య రంగానికి మరిన్ని సేవలు అందించాలని కమాన్ పూర్ మండల్ ప్రైవేట్ పాఠశా కంఫర్ట్ గ్రామర్ స్కూల్ మరియు ఆపిల్ కిడ్స్ పాఠశాల యజమాన్యం మరియు ఉపాధ్యాయ బృందం వారికి కృతజ్ఞతలు తెలియపరిచారు.

## ఇన్‌చార్జి తహసీల్దార్ కలిసిన కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు



**ప్రజాపక్షం/సుల్తానాబాద్ :** ఇటీవల సుల్తానాబాద్ ఇన్చార్జ్ తహసీల్దార్ గా బాధ్యతలు స్వీక రించిన రాకేష్ రెడ్డిని కాంగ్రెస్ పార్టీ సుల్తానాబాద్ యువ నాయకులు అంతటి సాగర్ గౌడ్,అంతటి అభినవ్ గౌడ్ మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. వారితో పాటు చిన్నకల్వల మాజీ సర్పంచ్, కాంగ్రెస్ నాయకుడు ఏరుకొండ రమేష్ గౌడ్ ఉన్నారు.

# విద్యుత్ కుంభకోణంలో బాధ్యులపై చర్యలు

రాష్ట్ర బిసి సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి కేశిపెద్ది శ్రీధర్ రాజు



**ప్రజాపక్షం/కరీంనగర్‌సిటీ:** కరీంనగర్ జిల్లా బిసి సంక్షేమ శాఖలో గత రెండు సంవత్సరాల క్రితం బిసి సంక్షేమ వసతి గృహాలలో జరిగిన విద్యుత్ కుంభకోణంలో బాధ్యులపై చర్యలు తీసుకోవాలని రాష్ట్ర బిసి సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి కేశిపెద్ది శ్రీధర్ రాజు డిమాండ్ చేశారు. ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. చర్యలు తీసుకోవాలని కోరుతూ బిసి సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శికి ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు. బిసి సంక్షేమ శాఖలో గత రెండు సంవత్సరాల క్రితం విద్యుత్ బకాయిలను చెల్లించినట్లు చూపిస్తూ కేవలం ఒక సంవత్సరంలో రూ.39 లక్షల రూపాయిలు స్వాహా చేసినప్పటికీ బాధ్యత వహించిన అధికారులపై ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. పేద బిసి విద్యార్థుల సొమ్మును లక్షలాది రూపాయిలు స్వాహా చేసిన వారిపై ఎలంటి చర్యలు తీసుకోలేదని దుయ్యబట్టారు. ఈ విద్యుత్ కుంభకోణం జరిగిన సమయంలో జిల్లా బిసి సంక్షేమ శాఖకు పూర్తిస్థాయి అధికారులు లేకపోవడం వల్ల కార్యాలయ సూపరిండెంట్ తన ఇష్టారీతిగా వసతి గృహాలకు నిధులు విడుదల చేసి పేద బిసి విద్యార్థుల సొమ్మును స్వాహా చేయడానికి సహకరించారన్నారు. ఇంతవరకు రాష్ట్ర బిసి సంక్షేమ అధికారులు విచారణ సైతం జరిపించలేదని, బాధ్యులపై చర్యలు తీసుకోలేదని పేర్కొన్నారు. సంబంధిత ఉద్యోగులపై చర్యలు తీసుకోకపోగా వారికి ప్రమోషన్లు ఇచ్చారని మండిపడ్డారు. వెంటనే రాష్ట్రస్థాయి అధికారులు విచారణ జరిపించి దుర్వినియోగమైన నిధులను వారి నుంచి రికవరీ చేయించి పేద విద్యార్థులకు తగిన న్యాయం చేయాలని కోరారు. లేని పక్షంలో బిసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

## పొనగంటి సంపత్‌కు ఘనంగా సన్మానం



**ప్రజాపక్షం/జమ్మికుంట:** జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని మోత్కుల గూడెం గ్రామానికి చెందిన సింగిల్ విండో చైర్మన్ పొనగంటి సంపత్ మున్నూరుకాపు సంఘం రాష్ట్ర కార్య నిర్వహణ కార్యదర్శిగా ఎన్నికైన సందర్భంగా సంఘం నాయకులు మంగళవారం ఆయనను ఘనంగా సన్మానించారు. సంపత్ మాట్లాడుతూ మున్నూరు కాపు సంఘం అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని, రాజకీయాల్లో రాణించేలా చైతన్య పరుస్తానని పేర్కొన్నారు. మాజీ కౌన్సిలర్ పొనగంటి రాము, అంజయ్య, శ్రీధర్, నీరటి సతీష్, దుర్గ రాము, మున్నూరు కాపు కులస్తులున్నారు.
వార్తకు ఫోటో ఉంది

## డ్రైనేజీ పనులను ప్రారంభించిన నాయకులు



**ప్రజాపక్షం/కొత్తపల్లి:** కొత్తపల్లిలో మున్సిపాలిటీలో డ్రైనేజీ పనులను కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ పొన్నం సత్యనారాయణ భూమి పూజ చేసి ప్రారంభించారు. 17, 18 డివిజన్లలో గత 30 సంవత్సరాలుగా నిర్లక్ష్యానికి గురైన డ్రైనేజీ సమస్యల పరిష్కారానికై కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ జనరల్ ఫండ్ నిధులతో సుమారు రూ.19.30 లక్షల వ్యయంతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, సిసి రోడ్ల పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి టౌన్ అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్, మాజీ వైస్ ఎంపిపి హనుమంతరెడ్డి, పొన్నం శ్రీనివాస్, దుబ్బాసి కుమార్, యాస్వాద రాజు, దూస మునీందర్, తదితరులున్నారు.

## అక్రమంగా మట్టి తరలిస్తున్న టిప్పర్,జెసిబి పట్టివేత

**ప్రజాపక్షం/శంకరపట్నం:** మండల పరిధిలోని కొత్తగట్టు గ్రామ శివారులో అక్రమంగా మట్టి తరలిస్తున్న జెసిబి,టిప్పర్‌ను పటుకున్నట్లు కేశవపట్నం ఎస్ఐ శేకర్‌రెడ్డి తెలిపారు.వివరాలిలా ఉన్నాయి. హుజురాబాద్ మండలంకు చెందిన ఇద్దరు వ్యక్తులు ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా జెసిబి,టిప్పర్‌తో మట్టి రవాణా చేస్తుండగా కొత్తగట్టు గ్రామ శివారులో పట్టుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## కేంద్ర మంత్రుల చిత్రపటాలకు క్షీరాభిషేకం



**ప్రజాపక్షం/రామడుగు:** చొప్పదండి నుంచి మల్యాల వరకు పలు గ్రామాలను రాగంపేట్, గోపాల్‌రావుపేట్, బూరుగుపల్లి, తక్కళ్లపల్లి గ్రామాలను కలుపుతూ డబుల్ రోడ్డు కోసం రూ.50 కోట్ల సిఆర్ఎఫ్ నిధులు కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ మంజూరు చేయడం పట్ల మండలంలోని గోపాల్‌రావుపేట గ్రామంలో బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో నాయకులు కరీంనగర్ ఎంపి బండి సంజయ్ కుమార్, కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేసి బాణసంచాల కాల్చారు. గ్రామాల అభివృద్ధికి కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అహర్నిశలు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. జిల్లా కార్యదర్శి ఉప్పు రాంకిషన్, మాజీ మండల శాఖ అధ్యక్షుడు ఒంటెల కరుణాకర్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శులు పోచంపెల్లి ఐలయ్య, కళ్లెం శివ, మండల కార్యదర్శి గుంట అశోక్, దళిత మోర్చా మండల అధ్యక్షుడు సంటి జితేందర్, నాయకులు దురుశెట్టి రమేష్, జిట్టవేని అంజిబాబు, కట్ట రవీందర్, బద్దం లక్ష్మారెడ్డి, మునిగంటి శ్రీనివాస్, ఉమ్మెంతల అభిషేక్ రెడ్డి, పల్లపు చిరంజీవి, రేండ్ల తిరుపతి, మండపెల్లి అరుణ్, వేముల దామోదర్, బండి శేఖర్, ఉత్తేమ్ కనుకరాజు, మంద రాజశేఖర్, పొన్నం అభిషేక్, బుర్ర శ్రీధర్, దైవాల తిరుపతి గౌడ్, ఎగుర్ల ఎల్లయ్య, లింగంపెల్లి శ్రీనివాస్, మేకల నాగరాజు, సత్తు రాకేష్ తదితరులున్నారు.

## యూరియా విషయంలో రైతులను తప్పుదోవ పట్టించొద్దు

సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ప్రణవ్



**ప్రజాపక్షం / హుజురాబాద్:** యూరియా విషయంలో బిఆర్ఎస్, బిజెపి నాయకులు చేస్తున్న వ్యాఖ్యలు హాస్యాస్పదంగా ఉన్నాయని, యూరియా పాపం కేంద్ర ప్రభుత్వానిదేనని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ వొడితెల ప్రణవ్ అన్నారు. మంగళవారం హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో 2పట్టణాలు, 5మండలాలకు చెందిన 54,31,500 విలువ చేసే 147 చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. అనంతరం ప్రణవ్ మాట్లాడుతూ దేశంలో రాష్ట్రాలకు యూరియా సరఫరా చేసేది కేంద్ర ప్రభుత్వం అని, ఆ విషయం బిజెపి ఎంపిలే చెప్పారని అన్నారు. దానికి విరుద్ధంగా మల్కాజ్‌గిరి ఎంపి ఈటెల రాజేందర్ చేసిన వ్యాఖ్యలు అర్థరహితం అని, కేవలం తెలంగాణనే కాకుండా పక్కన ఉన్న బిజెపి, ఎన్డీయే కూటమి అధికారంలో ఉన్న ఆంధ్ర ప్రదేశ్‌లో కూడా యూరియా కొరత ఉందని దానికి ఈటెల రాజేందర్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండేళ్లలో ప్రణాళిక బద్దంగా యూరియా సరఫరా కోసం కేంద్రానికి ప్రతిపాదనలు పంపామని, ఇప్పుడు కూడా పంపామని కేంద్రం నుండి రావాల్సిన యూరియా ఇవ్వలేదని అన్నారు. అంతకుముందు మాజీ రాజ్యసభ సభ్యులు స్వర్గీయ వొడితెల(సింగాపురం) రాజేశ్వర్ రావు జయంతి వేడుకలు హుజురాబాద్ పట్టణంలో ఘనంగా నిర్వహించారు. సైదాపూర్ క్రాస్ రోడ్డులో గల ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో అన్నిమండలాల కాంగ్రెస్ నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

## యజ్ఞ మహోత్సవానికి హాజరైన మాజీ మంత్రి కొప్పుల



**ప్రజాపక్షం/గొల్లపల్లి :** జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రంలోని గాయత్రి మాత (విశ్వబ్రాహ్మణ )సంఘ భవనంలో శ్రీ గాయత్రి మాత పట్టణ విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ విశ్వకర్మ భగవానుని పంచాహ్నిక యజ్ఞ మహోత్సవానికి హాజరై విశ్వకర్మ భగవానుని దర్శించుకున్న మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్. విశ్వబ్రాహ్మణ పురోహితులు మాజీమంత్రి ఈశ్వర్‌ను అక్షింతలతో ఆశీర్వదించి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం విశ్వబ్రాహ్మణ సంఘం సభ్యులు ఈశ్వర్ ను శాలువాతో సత్కరించి విశ్వకర్మ భగవానుని చిత్రపటాన్ని అందజేశారు.ముందుగా మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కచ్చు కొమురయ్య రోడ్డు ప్రమాదంలో గాయపడగా,మండలానికి చెందిన గడ్డం దుబ్బయ్య తాటి చెట్టుపై నుండి ప్రమాదవశాత్తు కింద పడి తీవ్ర గాయాలతో ఇరువురు జగిత్యాలలో ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతుండగా ఆసుపత్రికి వెళ్లి ఇరువురిని పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న మాజీమంత్రి. మండల అధ్యక్షుడు గోస్కుల జలంధర్ ,మాజీ ఎంపీపీ నక్క శంకరయ్య ,మాజీ వైస్ ఎంపీపీ ఆవుల సత్యం ,నేరెళ్ల గంగారెడ్డి ,కాంపల్లి హన్మాండ్లు,బలభక్తుల కిషన్ ,బొల్లం రమేష్ ,అశోక్ రావు ,అలిశెట్టి రవీందర్ ,బోయబోతు గంగాధర్ ,కల కోట సత్యం ,సామల వీరస్వామి ,దావుల రాకేష్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ఎండి నుంచి 18 వేల క్యూసెక్కుల నీటి విడుదల

6 గేట్లు ఓపెన్ చేసిన అధికారులు

**ప్రజాపక్షం/కరీంనగర్:** కరీంనగర్‌లోని లోయర్ మానేర్ డ్యాం నుంచి 18వేల 309 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఎగువన కురుస్తున్న వర్షాలతో వస్తున్నఇన్ ఫ్లో నేపథ్యంలో14 వేల క్యూసెక్కులు 6 స్పిల్ వే గేట్ల ద్వారా మరో 4వేల క్యూసెక్కులు కాకతీయ కెనాల్ ద్వారా నీటిని దిగువకు వదులుతున్నారు. ఎల్ ఎండీలోకి మోయతుమ్మెద వాగు, మిడ్ మానేర్ ల నుంచి ప్రస్తుతం 19వేల 226క్యూసెక్కుల ఇన్ ఫ్లో వస్తుందని,డ్యాం పూర్తి స్థాయి నీటి మట్టం 24.034 టీఎంసీలు కాగా ప్రస్తుతం 23.602 టీఎంసీలకు చేరుకుందని అధికారులు పేర్కొన్నారు.

## సొసైటీ డీజిల్ బంక్‌ను పునః ప్రారంభించాలని వినతి



**ప్రజాపక్షం / ఇబ్రహీంపట్నం :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం యామాపూర్ సొసైటీ ఆధ్వర్యంలో వేముల కుర్తి గ్రామంలో ఏర్పాటు చేసిన డీజిల్ బంక్‌ను పునః ప్రారంభించాలని కోరుతూ వేముల కుర్తి బిఆర్ఎస్ పార్టీ నాయకులు సున్నం సత్యం మంగళవారం యామాపూర్ సొసైటీ ప్రత్యేక అధికారి మోరపాక శ్రీనివాస్‌ను కలిసి వినతి పత్రం మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా సత్యం మాట్లాడుతూ వేముల కుర్తి గ్రామంలో ఏర్పాటు చేసిన సొసైటీకి చెందిన డీజిల్ బంక్ గత కొన్ని సంవత్సరాలుగా మెయింటనెన్స్ సరిగా లేకపోవడంతో డీజిల్ బంక్‌ను మూసివేశారని ఆయన అన్నారు. దీంతో ఇక్కడి రెండు మూలు గ్రామాల ప్రాంత రైతులు డీజిల్ బంక్ పని చేయకపోవడంతో మెట్‌పల్లి, ఇబ్రహీంపట్నం దూర ప్రాంతాలకు సుమారుగా 15 నుండి 20 కిలోమీటర్లు ప్రయాణం చేయాల్సి వస్తుందని, దీంతో ట్రాక్టర్ల యజమానులు, రైతులు వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వాహనదారుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని డీజిల్ బంకును త్వరగాపునః ప్రారంభించే విధంగా చర్యలు తీసుకోవాలని సొసైటీ ప్రత్యేక అధికారిని కోరినట్లు సత్యం తెలిపారు.

## గంగాధరలో బిజెపి సంబరాలు

**ప్రజాపక్షం/గంగాధర:** చొప్పదండి నియోజకవర్గంలోని ఆర్నకొండ గ్రామం నుంచి మల్యాల క్రాస్ రోడ్డు వరకు దాదాపు 35 కిలోమీటర్ల మేర సింగిల్ రోడ్డును డబుల్ లేన్ రోడ్డుగా విస్తరించడానికి సిఆర్ఐఎఫ్ పథకంలో భాగంగా రూ.50 కోట్లు మంజూరు చేయించిన సందర్భంగా ప్రధాని మోడీ, కేంద్ర మంత్రి బండి సంజయ్ చిత్రపటాలకు బిజెపి ఆధ్వర్యంలో పాలాభిషేకం చేసి టపాకాయలు కాల్చి స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు నిర్వహించారు. బిజెపి ఓబిసి మోర్చా జిల్లా అధ్యక్షుడు దూలం కళ్యాణ్, బిజెపి గంగాధర మండల ఉపాధ్యక్షుడు బొమ్మకంటి రాజిరెడ్డి, సీనియర్ నాయకులు బత్తిని శ్రీధర్, మొగిలి మహేష్, దూలం అనిల్, నరేష్, కార్తీక్ పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ మంత్రి



**ప్రజాపక్షం/గొల్లపల్లి :** జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలంలోని అబ్బాపూర్ గ్రామానికి చెందిన జక్కుల తిరుపతి ,మోహన్ ,వెంకన్నల తల్లి ఇటీవల మరణించగా మంగళవారం వారి కుటుంబ సభ్యులను మాజీమంత్రి కొప్పుల ఈశ్వర్ పరామర్శించారు. వారి వెంట బిఆర్ ఎస్ మండల అధ్యక్షుడు గోస్కుల జలంధర్ , యూత్ అధ్యక్షులు చెవుల రవీందర్, మండల బీసీ సెల్ అధ్యక్షులు బల భక్తుల కిషన్, మాదాసు తిరుపతి ,రాజు మీనయ్య ,బొడ్ల పోచయ్య, మాదాసు రమేష్,లక్కం శ్రీను ,గంగన్న ,ప్రభాకర్ ,కొక్కు గంగన్న,వెంకటేష్ ,చంద్రయ్య ,లక్ష్మణ్ గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

# వివాహిత హత్య కేసులో నిందితుడు అరెస్ట్

పెద్దపల్లి డిసిపి కరుణాకర్



**ప్రజాపక్షం /రామగిరి :** పెద్దపల్లి జోన్ రామగిరి మండలం పన్నూర్ గ్రామ పంచాయతీ పరిది వకీల్ పల్లె ప్లాట్స్ లో ఆదివారం పూసల రమాదేవి, ప్రశాంతి హత్య కేసు లో నిందితుని పూసాల కృపాకర్ ను అరెస్ట్ చేయడం జరిగిందని ఈ హత్య కేసులో మిగిలిన అత్త మామలను త్వరలో అరెస్టు చేయడం జరుగుతుందని హత్యకు ఉపయోగించిన కత్తితోపాటు, సిడి 100బైకును స్వాధీనం చేసుకున్నట్లు మంగళవారం పెద్దపెల్లి డిసిపీ పి. కరుణాకర్ గోదావరిఖని ఏసిపి ఎం రమేష్ లు వెల్లడించారు. . పెద్దపెల్లి డిసిపి కరుణాకర్ ఆదేశాల మేరకు గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్ పరిశోధన అధికారి ఆధ్వర్యంలో రామగిరి ఎస్ ఐలు శ్రీనివాస్, దివ్యలు ప్రత్యేక టీములుగా ఏర్పడి సాంకేతిక పరిజ్ఞానాన్నిఉపయోగించి నిందితున్ని రామగిరి మండలం 0CP2 ఏరియా లద్నపూర్ వద్ద పట్టుకోవడం జరిగింది. వెంటనే అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్ తరలించి అరెస్ట్ చేస్ రిమాండ్ చేస్తున్నట్లు డీసీపీ తెలిపారు.వివరాల్లోకి వెళితే.మంచిర్యాల జిల్లా రెడ్డికాలనీకి చెందిన రమాదేవి @ ప్రశాంతిని పన్నూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని వకీల్ పల్లె ప్లాట్స్ కాలనీలో నివాసం ఉండే పూసల కృపాకర్ సుమారు 13 ఏళ్ల క్రితం ప్రేమ వివాహం చేసుకున్నాడు. వీరికి ఒక కుమారుడు జాన్సన్, కుమార్తెలు జోషిత(9) జ్యోత్స ఉన్నారు.. ఏడాదిగా వీరి మధ్య కుటుంబ కలహాలు జరుగుతున్నాయి. అప్పటినుంచి భార్యాభర్తలు వేర్వేరుగా ఉంటున్నారు. రమాదేవి ఆదివారం కృపాకర్ ఇంటికి చేరుకుంది ఈ క్రమం లో ఇద్దరి మధ్య వాగ్వాదం జరిగింది. ప్రతి రోజు వారి దాంపత్య వివాదాల కారణంగా కృపాకర్ మృతురాలిని చంపాలని నిర్ణహించుకొని అప్పుడు మాత్రమే తన సమస్య పరిష్కారం అవుతుంది రమాదేవి చంపాలనే ఉద్దేశ్యంతో తన ఇంట్లో ని కత్తిని తీసుకొని ఆమె తల, మెడ, తుంటి, కడుపుపై విచక్షణా రహితంగా పొడిచాడు. దానితో మృతురాలి తల, మెడ, కడుపుపై తీవ్ర రక్త స్రావం జరిగి రక్తపు మడుగులో నేలపై పడి అక్కడికక్కడే మరణించింది. హత్య కు సంబందించిన సమాచారంతో వెంటనే సంఘటనా స్థలానికి గోదావరిఖని ఏసీపీ రమేశ్ సంఘటనా స్థలాన్ని పరిశీలించి నేరంకు సంబందించిన సాక్ష్యాలు, ఆధారాలు, కారణాల సమాచారం సేకరించి నిందితులను పట్టుకొని అరెస్ట్ చేయడం జరిగిందని డీసీపీ కరుణాకర్ తెలిపారు.

## చెన్నూరు ప్యాక్స్ చైర్మన్ తొలగింపు

**ప్రజాపక్షం / చెన్నూరు :**అవినీతి ఆరోపణల నేపథ్యంలో చెన్నూరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (ప్యాక్స్) చైర్మన్ చల్లా రాంరెడ్డిని అధికారులు మంగళవారం పదవి నుంచి తొలగించారు. రాంరెడ్డిపై గత కొంతకాలంగా అవినీతి ఆరోపణలు వస్తున్నాయి. సహకార సంఘం నిధుల దుర్వినియోగం, ఎరువుల అమ్మకాల్లో అక్రమాలకు పాల్పడినట్లు అధికారులు జరిపిన విచారణలో తేలింది. ముఖ్యంగా, సంఘానికి అందాల్సిన ఎరువులను పక్కదారి పట్టించి సొమ్ము చేసుకున్నట్లు అధికారులు గుర్తించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో పదవి పొందిన రాంరెడ్డి, తన పదవిని కాపాడుకునేందుకే ఇలాంటి అక్రమాలకు పాల్పడ్డారని స్థానికులు ఆరోపిస్తున్నారు.

## జి.ఆర్.పి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఫ్రెషర్స్ పార్టీ

ప్రముఖ మోటివేషన్ స్పీకర్ వాడేకర్




**ప్రజాపక్షం/బైంసా:**బైంసాలోని జి.ఆర్.పి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నూతన విద్యార్థులకు ఘన స్వాగతం పలుకుతూ ప్రెషర్స్ పార్టీ ఓజోన్ డే కార్యక్రమాలను అత్యంత ఉత్సాహభరితంగా నిర్వహించారు.కళాశాల ప్రిన్సిపల్ కర్రోళ్ల బుచ్చయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ మోటివేషనల్ స్పీకర్ ఆనందిత ఫౌండేషన్ చైర్మన్ వాడేకర్ లక్ష్మ ణ్ హాజరై విద్యార్థులను ఉత్తేజపరిచారు. కార్యక్రమం ప్రారంభంలో ఓజోన్ డే సందర్భంగా విద్యార్థులు పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించే ప్రెజెంటేషన్లు ఇచ్చారు.ఓజోన్ పోర రక్షణ ప్రాముఖ్యతను వివరిస్తూ విద్యార్థులు తమ ప్రతిభను చాటుకున్నారు. ఈ కార్యక్రమం పర్యావరణ సంరక్షణ పట్ల విద్యార్థులలో బాధ్యతను పెంపొందించేలా రూపొందించబడింది.తదనంతరం జరిగిన ఫ్రెషర్స్ పార్టీలో విద్యార్థులు ఆటపాటలు,నృత్య ప్రదర్శనలతో సందడి చేశారు.వారి పదర్శనలు హాజరైన వారిని ఆకట్టుకున్నాయి.విద్యార్థుల ఉత్సాహభరితమైన పాల్గొనడం కార్యక్రమానికి మరింత రంగును జోడించింది.ముఖ్య అతిథి వాడేకర్ లక్ష్మ ణ్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ,ప్రస్తుత సమాజంలో చదువుతో పాటు నైపుణ్యాల అభివృద్ధి చాలా ముఖ్యం భవిష్యత్తులో నైపుణ్యాలకే ఎక్కువ ప్రాధాన్యత ఉంటుంది.సమయాన్ని సద్వినియోగం చేసుకొని,పెద్ద లక్ష్యాలను నిర్దేశించుకొని,క్రమశిక్షణతో ముందుకు సాగాలి.ఆత్మవిశ్వాసంతో,క్రమశిక్షణతో ముందుకు సాగితే ఏ లక్ష్యమైనా సాధించవచ్చు అని విద్యార్థులను ఉత్సాహపరిచారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్,ప్రొఫెసర్లు,అధ్యాపక బృందం,విద్యార్థులు విస్తృతంగా పాల్గొన్నారు

## ప్రభుత్వ భూమి కాపాడాలని దరోగపల్లి గ్రామస్తుల వినతి



**ప్రజాపక్షం / పెంచికల్ పేట్ :**ప్రభుత్వ భూమిని కాపాడడంతో పాటు రహదారి వెడల్పు చేయాలని దరోగపల్లి గ్రామానికి చెందిన గిరిజన ప్రజలు మంగళవారం తహసీల్దార్ జె. తిరుపతికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ ఉచ్చ మల్లవాగు జలాశయం ఆయకట్టు కింద ఉన్న ప్రభుత్వ భూమిని కొంతమంది వ్యక్తులు అక్రమంగా ఆక్రమించుకొని సాగు చేస్తున్నారని, దీంతో గిరిజన కాలనీకి వెళ్లే ప్రధాన రహదారి ఇరుకుగా మారి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. విద్యుత్ సమస్యలు కూడా అధికమై, లో వోల్టేజ్ కారణంగా గ్రామస్తులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, విద్యుత్ శాఖ అధికారులు స్తంభాలు వేయాలని ప్రయత్నించగా ఆక్రమదారులు అడ్డుకుంటున్నారని ఆరోపించారు. ప్రభుత్వ భూమిని తిరిగి స్వాధీనం చేసుకుని, రహదారిని వెడల్పు చేసి, విద్యుత్ సమస్యను పరిష్కరించాలని ప్రజలు విజ్ఞప్తి చేశారు. గ్రామస్తులు సొద్గరి ఇస్తారి, గంగయ్య, పెంటయ్య, శ్రీనివాస్, తిరుపతి, లోడ్పల్లి మాజీ సర్పంచ్ శ్రీనివాస్, గిరిజన మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## సలపల వాగు ప్రాజెక్ట్ పూర్తి చేయాలి



**ప్రజాపక్షం / కాసిపేట:**సలపల వాగు ప్రాజెక్ట్ కుడి, ఎడమ కాలువలను పూర్తి చేసి నిధులు మంజూరు చేయాలని కోమటిచేను గ్రామ రైతులు ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం తెలంగాణ సెక్రటేరియట్‌లో నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి ఓఎస్డి ప్రవీణ్ కుమార్‌లకు బిఆర్ఎస్ కాసిపేట మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రాంటెంకి వాసుదేవ్ రైతుల తరపున మెమోరాండం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2003లో రూ.7 కోట్ల అంచనాతో ఈ ప్రాజెక్ట్ ప్రారంభమైందని, ప్రాజెక్టు కొరకు స్థానిక రైతులు 102 ఎకరాల భూమి కోల్పోయారని, 2008లో కట్ట తెగిపోవడంతో రూ.3 కోట్లు మంజూరు చేసి మరమ్మతులు చేసినా తరువాత మరోసారి మంజూరైన రూ.3 కోట్లు పనులకు వినియోగించలేదని వాపోయారు. 2015లో కూడా ప్రభుత్వం మరోసారి రూ.3 కోట్లు మంజూరు చేసినప్పటికీ ప్రాజెక్ట్ ఇంకా పూర్తికాలేదని తెలిపారు. సలపల వాగు ప్రాజెక్ట్ పూర్తి అయితే 3,200 ఎకరాల భూమి సాగు చేయగలమని ఆశాభావం వ్యక్తం చేశారు. స్థానిక బీద, ఎస్సి, ఎస్టి రైతులు ఈ ప్రాజెక్ట్ ద్వారా లాభపడతారని పేర్కొన్నారు. రైతుల ప్రయోజనాలు దృష్టిలో ఉంచి వెంటనే నిధులు కేటాయించి పనులు పూర్తి చేయాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.

## యూరియా కోసం రైతుల కష్టాలు

**ప్రజాపక్షం / పెంచికల్‌పేట :**యూరియా కోసం రైతులు పడుతున్న కష్టాలు వర్ణనాతీతంగా మారాయి. మంగళవారం యూరియా వచ్చిందన్న సమాచారంతో పెంచికల్ పేట మండలంలోని పలు గ్రామాల రైతులు ఉదయం నుంచి రాత్రి వరకు పడిగాపులు కాశారు. ఈ పరిస్థితుల్లో మాజీ ఎంఎల్‌ఏ కోనేరు కోనప్ప స్వయంగా అన్నదానం చేసి రైతుల ఆకలి తీర్చారు. మండలంలోని ఎలకపల్లి రైతు వేదిక వద్ద యూరియా పంపిణీ జరుగుతున్నట్లు తెలియడంతో పెద్ద సంఖ్యలో రైతులు క్యూ లైన్లలో నిలబడ్డారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు వారు యూరియా కోసం ఎదురుచూశారు. వ్యవసాయ అధికారులు టోకెన్లు పంపిణీ చేసి యూరియాను అందజేశారు. రైతుల గుమికూడటంతో ఎస్ఐ అనిల్ కుమార్ పర్యవేక్షణలో బందోబస్తు ఏర్పాటు చేశారు. యూరియా కోసం ఆకలితో అలమటిస్తున్న రైతులను గమనించిన మాజీ ఎంఎల్ఏ కోనేరు కోనప్ప, యూరియా పంపిణీ కేంద్రం సమీపంలో ప్రత్యేకంగా అన్నదానం ఏర్పాటు చేశారు. కోనేరు అభిమానులు,యువకులు, కార్యకర్తలు, రైతులుపాల్గొన్నారు.

## ఫోటో ట్రేడ్ ఎక్స్‌పో పోస్టర్ ఆవిష్కరణ

**ప్రజాపక్షం / సిర్పూర్ (టి) :**తెలంగాణ ఫోటో అండ్ వీడియోగ్రాఫర్స్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో జరగనున్న ఫోటో ట్రేడ్ ఎక్స్‌పో 2025 పోస్టర్‌ను సిర్పూర్ మండల ఫోటో అండ్ వీడియోగ్రాఫర్స్ యూనియన్ సభ్యులు మంగళవారం ఆవిష్కరించారు. ఈనెల 19, 20, 21 తేదీల్లో హైదరాబాద్‌లో జరగనున్న ఎక్స్‌పో కార్యక్రమంలో స్థానిక ఫోటోగ్రాఫర్లు, వీడియోగ్రాఫర్లు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొమురంభీం జిల్లా అధ్యక్షులు షేక్ సమీర్, ప్రధాన కార్యదర్శి నీలి సతీష్, జిల్లా కోశాధికారి రాచర్ల వినయ్, జిల్లా ఉపాధ్యక్షుడు వావిలాల రాజు, ఆసిఫాబాద్ పట్టణ కోశాధికారి షేక్ హమీద్‌తో పాటు సిర్పూర్ యూనియన్ సభ్యులు రాజుకుమార్, తిరుపతి, పాండురంగ, వేణు, కరణ్ కుమార్, నరేష్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## బావిలో దూకి వృద్ధురాలి ఆత్మహత్య

**ప్రజాపక్షం / మందమర్రి :**పట్టణంలోని దీపక్ నగర్‌లో మంగళవారం వృద్ధురాలు బావిలో దూకి ఆత్మహత్య చేసుకున్న సంఘటన చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. అనారోగ్యంతో బాధపడుతున్న పిట్టల లక్ష్మి (65) తెల్లవారుజామున ఇంటి నుండి కనిపించకపోవడంతో వెతికారు. అనంతరం సమీపంలోని బావిలో మృతదేహం కనిపించింది. లక్ష్మి కొంతకాలంగా డయాలసిస్‌పై చికిత్స పొందుతూ, బిపి, షుగర్ వంటి వ్యాధులతో బాధపడుతున్నట్లు చిన్న కుమారుడు రమేష్ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. పెద్ద కుమారుడు గతంలో కిడ్నీ సమస్యతో మృతి చెందడంతో ఆమె తీవ్ర మనోవేదనకు గురైనట్లు తెలిపారు. దీర్ఘకాలిక అనారోగ్య సమస్యలు, కుటుంబంలో జరిగిన విపత్తు కారణంగా జీవితంపై విరక్తి చెంది ఆత్మహత్యకు పాల్పడినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు ఎస్ఐ రాజశేఖర్ పటేల్ వెల్లడించారు.

## పోడు హక్కుల కోసం ఐక్య పోరాటం అవసరం

ఆదివాసీ నాయక పోడు హక్కుల పరిరక్షణ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు గంజి రాజన్న

**ప్రజాపక్షం / మంచిర్యాల:**పోడు హక్కుల సాధనలో నాయక పోడులు ఒక తాటిపైకి వచ్చి ఐక్యతతో ముందుకు రావాల్సిన అవసరం ఉందని రాష్ట్ర అధ్యక్షుడు గంజి రాజన్న అన్నారు. మంగళవారం మంచిర్యాల జిల్లా కేంద్రంలోని చార్వాక ట్రస్ట్ హాల్లో ఆదివాసి నాయక పోడు హక్కుల పరిరక్షణ కమిటీ అత్యవసర సమావేశం జరిగింది. ఈ సందర్భంగా గంజి రాజన్న మాట్లాడుతూ ఆదివాసి నాయక పోడులు రాజకీయ కుట్రలలో భాగంగా జరుగుతున్న పరిణామాలను క్షుణ్ణంగా పరిశీలిస్తూ జాగ్రత్తగా ముందుకు సాగాలని సూచించారు. జాతి అవసరాల కోసం మాత్రమే కృషి చేయాలని, వేరే ప్రయోజనాల కోసం జాతిని తాకట్టు పెట్టకూడదని పిలుపునిచ్చారు. అక్టోబర్ నెలలో జిల్లాలో భారీ బహిరంగ సభ నిర్వహించి జాతి సమస్యలను, స్థితిగతులను ప్రభుత్వానికి తెలియజేస్తామని తెలిపారు. అనంతరం రాష్ట్ర నాయకుడు అరే దుబ్బ రాజన్న మాట్లాడుతూ పోడు భూముల హక్కుల సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని కోరారు. జాతి ఐక్యత కోసం సమన్వయంతో కృషి చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. సమావేశానికి కమిటీ జిల్లా అధ్యక్షుడు మార్నేని భూమేష్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి భీమిని సంజీవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ బైరనేని అశోక్, జిల్లా ఉపాధ్యక్షులు ఏదుల మోహన్, జైనేని కొమురయ్య, పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల పనులను పరిశీలించిన ఎంపిడిఒ

**ప్రజాపక్షం / సిర్పూర్ (టి) :**సిర్పూర్ మండలంలోని డోర్పల్లి గ్రామపంచాయతీలో మంగళవారం ఎంపిడిఒ సత్యనారాయణ ఇందిరమ్మ హౌసింగ్ పథకం కింద జరుగుతున్న ఇళ్ల పనులను పరిశీలించారు. పంచాయతీ కార్యదర్శితో కలిసి బేస్‌మెంట్ స్థాయి నిర్మాణాలను తనిఖీ చేసి, పనుల నాణ్యతను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన లబ్ధిదారులతో మాట్లాడుతూ పనులను నిర్ణీత కాలవ్యవధిలో పూర్తి చేసుకోవాలని, అర్హులైన కుటుంబాలకు ఇళ్లు త్వరగా అందించేందుకు లబ్ధిదారులు కాంట్రాక్టర్లతో సమన్వయం సాధించాలని సూచించారు. అనంతరం గ్రామంలో జరుగుతున్న 'డ్రై డే' కార్యక్రమాన్ని పరిశీలించి ప్రజలందరూ శుభ్రమైన పరిసరాల కోసం సహకరించాలని ఆయన కోరారు. పంచాయతీ కార్యదర్శి, గ్రామ సర్పంచ్, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ఆసుపత్రుల పరిసరాలలో శుభ్రతపై దృష్టి



**ప్రజాపక్షం/నిర్మల్ :** నిర్మల్ పట్టణంలోని ప్రభుత్వ మాత,శిశు ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ముందుగా మహిళా శక్తి క్యాంటీన్‌ను పరిశీలించిన కలెక్టర్, భోజనం నాణ్యత,పరిశుభ్రతపై వివరాలు సేకరించారు.అనంతరం లాబొరేటరీ,స్కానింగ్ కేంద్రం,ఇన్ వార్డు,అపుట్‌వార్డు,ఆపరేషన్ థియేటర్, ఓపి వార్డు, బాలింతల వార్డులను సందర్శించి రోగుల పరిస్థితి అందిస్తున్న వైద్యసేవలను పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ వైద్యులకు పలు సూచనలు చేస్తూ గర్భిణీలకు,బాలింతలకు ప్రత్యేక వైద్య సేవలు సమయానికి అందించాలన్నారు.ప్రసవాల సమయంలో ఎటువంటి నిర్లక్ష్యం చోటుచేసుకోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.రోగులతో మృదువుగా,శ్రద్ధగా వ్యవహరించి,అవసరమైన మందులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంచాలని ఆదేశించారు.ఆసుపత్రి ప్రాంగణం శుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించి ప్రతిరోజు పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపటాలని కలెక్టర్ స్పష్టం చేశారు. వైద్యులు,సిబ్బంది తమ బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించి రోగుల విశ్వాసాన్ని నిలబెట్టాలని కలెక్టర్ సూచించారు.ఈ తనిఖీలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్,జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి పర్యవేక్షకులు గోపాల్ సింగ్,ఆసుపత్రి పర్యవేక్షకులు సరోజ,వైద్యులు,సిబ్బంది.తదితరులు పాల్గొన్నారు.

## నంది అడుగు ఆలయాన్ని దేవాదాయ ఆధీనంలోకి తీసుకోవాలి

**ప్రజాపక్షం/దిలావర్పూర్:** దిలావర్పూర్ మండలం కదిలి శ్రీ పాపా హరేశ్వర స్వామి ఆలయ సమీపంలోని నంది అడుగు ఆలయాన్ని దేవాదాయ శాఖ ఆధీనంలోకి తీసుకోవాలని ఆలయ పరిసర గ్రామాల ప్రజలు కోరారు.ఈ మేరకు కదిలి,మాడేగా,కుస్లి గ్రామస్తులు మంగళవారం దేవాదాయ శాఖ కమిషనర్ నవీన్ కుమార్‌కు వినతి పత్రం సమర్పించారు. పెద్దలు మాట్లాడుతూ అతి ప్రాచీనమైన దేవాలయానికి సంబంధించిన నందిఅడుగుఆలయాన్నిపలువురు దాతల సహాయంతో నిర్మించారని తెలిపారు. పూర్వ వైభవాన్ని కాపాడేందుకు,ధార్మిక పరిరక్షణ దృష్ట్యా నంది అడుగు ఆలయాన్ని వెంటనే దేవాదాయ శాఖ ఆదీనంలోకి తీసుకోవాలని గ్రామస్థులు డిమాండ్ చేశారు.

## వీల్ చైర్ అందజేత

**ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ :** నిర్మల్ పట్టణ కురన్నపేట్ కు చెందిన దివ్యాంగురాలు అర్చన వీల్ చైర్ కోసం సోమవారం ప్రజా ఫిర్యాదులో అడిగారు దీనికి వెంటనే జిల్లా అదనపు కలెక్టర్ ఫైజన్ అహ్మద్ స్పందిస్తూ కార్యాలయ సిబ్బందికి ఆదేశించారు.ఆ నేపథ్యంలో మంగళవారం సమీకృత కలెక్టర్ కార్యాలయంలో దివ్యాంగుల,మాత,శిశు సంక్షేమ, వయో వృద్ధుల సిబ్బంది మధు సుధన్ వీల్ చైర్ బాధితులరాలికి ఇచ్చారు.ఇందులో నాయకులు ఇసాక్ అలీ, గంగారాం,లక్ష్మి తదితరులు ఉన్నారు.

## కెజిబివి విద్యార్థుల సమస్యల పరిష్కరిస్తాం

**ప్రజాపక్షం/నేరడిగొండ:** నేరడిగొండ మండలంలోని కేజీబీవీ పాఠశాలను మంగళవారం తెలంగాణ రాష్ట్ర చైల్డ్ రైడ్ ప్రొటెక్షన్ సభ్యురాలు ప్రమీల ఆగర్వాల్ తనిఖీ చేయడం జరిగింది. విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకుని పరిష్కరిస్తామని అన్నారు.అనంతరం విద్యార్థులకు పలు సూచనలు చేశారు. జిల్లా చైల్డ్ రైడ్ ప్రొటెక్షన్ అధికారి ఉదయ్ శ్రీ,సెక్టోరియల అధికారి తిరుపతి,ఎంఈఓ భూమారెడ్డి,కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ రజిత,ఉపాధ్యాయ బృందం ఉన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయునిగా మస్కాపూర్ టీచర్

**ప్రజాపక్షం/ఖానాపూర్:** జిల్లా ఉత్తమ ఉపాధ్యాయునిగా మస్కాపూర్ ఉన్నత పాఠశాల తెలుగు బాషా పండితులు వెన్నం అంజయ్య ఎంపికయ్యారు.రేపు మధ్యానం నిర్మల్ సిటీ ఫంక్షన్ హాల్ లో అవార్డుల ప్రదానోత్సవం ఉంటుందని తెలిపారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు బోనగిరి నరేందర్ రావు సిబ్బంది అభినందించారు.

## సైబర్ నేరాలకు చెక్..ప్రజల చెంతకు పోలీసు సేవలు

**ప్రజాపక్షం/నిర్మల్ :** ప్రజల భద్రతకు,ముఖ్యంగా మహిళల రక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ,సైబర్ నేరాలను అరికట్టడానికి కృషి చేయాలని జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల అధికారులకు దిశానిర్దేశం చేశారు. మంగళవారం నిర్మల్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జరిగిన నెలవారీ నేర సమీక్షా సమావేశంలో ఆమె మాట్లాడుతూ,పెండింగ్‌లో ఉన్న కేసులను వేగంగా పరిష్కరించి ప్రజలకు సత్వర న్యాయం అందించాలని ఆదేశించారు.కేవలం శాంతిభద్రతల పరిరక్షణ మాత్రమే కాకుండా,ప్రజల భాగస్వామ్యంతో నేరాలను నియంత్రించాలని ఆమె సూచించారు.డిజిటల్ అరెస్ట్ ఆన్‌లైన్ బెట్టింగ్‌ల వంటి కొత్త రకం మోసాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని,మోసగాళ్లు వీడియో కాల్స్ లో బెదిరిస్తే భయపడాల్సిన అవసరం లేదని ఎస్పీ స్పష్టం చేశారు.ఆన్‌లైన్ మోసాలకు గురైన వెంటనే 1930 కు కాల్ చేయాలని లేదా() పోర్టల్ లో ఫిర్యాదు చేయాలని ఆమెప్రజలకు వివరించారు.దొంగతానాలు,రోడ్డు ప్రమాదాలను నివారించడానికి పటిష్ట నిఘా ఏర్పాటు చేయాలని,బ్లాక్ స్పాట్‌లను గుర్తించి ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.అంతేకాకుండా, నకిలీ నంబర్ ప్లేట్లు,డ్రంక్ అండ్ డ్రైవ్ వంటి ట్రాఫిక్ ఉల్లంఘనలపైకఠినచర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

## నిర్మల్ జిల్లాలో 1830మంది దివ్యాంగ విద్యార్థులు




**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని ప్రత్యేక ఉపాధ్యాయులకు ప్రశస్త యాప్, దివ్యాంగ విద్యార్థులకు అందించే ప్రోత్సాహకాలపై నిర్మల్ అర్బన్ మండలం లోని జుమ్మేరాత్ పేట్ ఉన్నత పాఠశాలలో ఒకరోజు శిక్షణ శిబిరం నిర్వహించబడింది.ఇందులో పాల్గొన్న జిల్లా విలీన విద్యా సమన్వయ కర్త ఎన్.ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 1830 మంది దివ్యాంగ విద్యార్థులు ఉన్నారని,వీరందరికీ అవసరమైన ఉపకరణాలు,ప్రోత్సాహకాలు అందించడం కోసం కృషి చేస్తున్నామని,అదేవిధంగా ప్రశస్త యాప్ ద్వారా ఇంకా పాఠశాలలోని దివ్యాంగ విద్యార్థుల గుర్తింపు ప్రక్రియ నిర్వహిస్తున్నామని తెలియజేశారు.విద్యార్థులో పోత్సాహకాలకు అర్హులు అయిన దివ్యాంగ విద్యార్థులను గుర్తించి,వారికి బ్యాంక్ అకౌంట్లోను తీయించి,ఆన్లైన్ పోర్టల్ లో నమోదు చేయాలన్నారు.అదేవిధంగా ప్రశాస్త యాప్ గురించి అన్ని పాఠశాలల ఉపాధ్యాయులకు అవగాహన కల్పించి అన్ని పాఠశాలల ఉపాధ్యాయులు అవగాహన కల్పించి వారి ద్వారా దివ్యాంగ విద్యార్థులను గుర్తించే ప్రక్రియ చేపట్టాలిని సూచించారు.ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవిబాబు,ఆర్ పి.లు రాజశేఖర్,విటలప్రత్యేక ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి



**ప్రజాపక్షం/నిజామాబాద్ :** పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి 2003 ఉద్యోగ ఉపాధ్యాయ పాత పెన్షన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు మాడవేడి వినోద్‌కుమార్ అన్నారు. మంగళవారం హైదరాబాద్‌లోని సెక్రటేరియట్‌లోని సిఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్‌రెడ్డిని 2003 ఉద్యోగ ఉపాధ్యాయ పాత పెన్షన్ పోరాట సమితి నాయకులు ఆయన ఛాంబర్‌లో కలిసి కేంద్ర ప్రభుత్వ మెమో 57 ఆధారంగా, ఇటీవల రాష్ట్ర హైకోర్టు 2003 ఉద్యోగ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానాన్ని వర్తింపజేయాలని దీనిని 3 నెలలో అమలు చేయాలని స్పష్టంగా తీర్పునిచ్చింది. కావున తీర్పును వెంటనే అమలు చేయాలని వినతి అందజేశారు. దీనికి అజిత్‌రెడ్డి సానుకూలంగా స్పందిస్తూ సిఎం దృష్టికి తీసుకెళ్లి పాత పెన్షన్ అమలు అయ్యేలా చూస్తానన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి గాల్‌రెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇమ్మడి సంతోష్‌కుమార్, రాష్ట్ర కోశాధికారి గుంటి వేణుగోపాల్, నాయకులు కనకపురం రవీందర్, సురేందర్, రవీందర్ పాల్గొన్నారు.



## బురద రోడ్డుతో సమస్యలెన్నో..

**ప్రజాపక్షం/ముధోల్ :** ముధోల్ నియోజకవర్గ కేంద్రంలోని సాయి మాధవ్ నగర్ కు వెళ్లే ప్రధాన దారి గుంతలు,బురదతో అధ్వాన్నంగా మారింది.నిత్యం వందల సంఖ్యలో ద్విచక్ర వాహనాలు,స్కూల్ బస్సులు,వ్యవసాయానికి వెళ్లే వాహనాలు,పాదచారులు వెళ్లే దారి గుంతలతో కూడి బురదమయం కావడంతో అవస్థలు పడుతున్నామని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ప్రతి సంవత్సరం ఇదే సమస్య పునరావృతం అవుతున్న అధికారులు నామమాత్రపు పనులు చేపట్టడంతో సమస్యలు తప్పడం లేవు.ఇప్పటికే ఈ రోడ్డు వెంట ప్రయాణించిన అనేక వాహన చోదకులు జారీ పడ్డామని త్వరలో గుంతలు పూడ్చి దారిని సరి చేయాలని కోరుతున్నారు.ముధోల్ గ్రామం నుండి టాక్లి,విట్టోలి శివారులో,బాసర ప్రధాన రోడ్డుకు ఆనుకొని పంటపొలాలకు వెళ్లే ప్రధాన దారి నడవ రాడానికి వీలుగా లేకుండా మారిందని,ఇప్పటికైనా అధికారులు స్పందించి నీరు ఆగకుండా శాశ్వత పరిష్కారానికి మార్గం చూపాలని గ్రామస్థులు,కాలనీ వాసులు,రైతులువిన్నవిస్తున్నారు.

## ప్రమాద బీమా సద్వినియోగం

**ప్రజాపక్షం/ముధోల్ :** స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అందిస్తున్న ప్రమాద భీమా పథకంను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ముధోల్ బ్రాంచ్ మేనేజర్ అశోక్ సూచించారు.మండల కేంద్రంలోని రబీంద్ర ఉన్నత పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయ,ఉపాధ్యాయేతర సిబ్బందికి మంగళవారం ప్రమాద భీమా పై అవగాహన కల్పించారు.ప్రమాద భీమా ప్రతి ఒక్కరూ చేసుకుని తమకు,తము కుటుంబానికి ఆర్థికంగా ఎలాంటి అవరోధాలు రాకుండా ముందు జాగ్రత్తగా దీనిని కడుతూ ఉండాలన్నారు.వార్షిక ప్రీమియం రెండు వేల రూపాయలతో 40 లక్షల ప్రమాదభీమా లభిస్తుందని పేర్కొన్నారు.18 నుండి 65 సంవత్సరా వయసు కలిగిన వారు దీనికి అర్హులని తెలిపారు.కార్యక్రమం ప్రారంభానికి ముందు పాఠశాల ప్రిన్సిపాల్ సాయినాథ్,కరస్పాండెంట్ రాజేందర్,చైర్మన్ పోతన్న యాదవ్ బ్యాంక్ మేనేజర్ అశోక్‌ను పుష్ప గుచ్చంతో స్వాగతం పలికి సన్మానించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నిత్య వర్షాలతో ఆందోళన

**ప్రజాపక్షం/ముధోల్ :** కనీసం ఒకరోజు తప్పకుండా కురుస్తున్న నిత్య వర్షాలకు సోయా పండించిన రైతులు ఆందోళన చెందుతున్నారు.ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఇప్పటికే తీరని నష్టంలో ఉన్న అది కాకుండా రోజు వారిగా కురుస్తున్న భారీ వర్షాలు రైతుకు కంటి మీద కునుకులేకుండా చేస్తున్నాయి.మంగళవారం ముధోల్ మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో నల్లటి మబ్బులతో ఏర్పడిన ఆకాశంతో ఉరుములు,మెరుపులతో కూడిన భారీ వర్షం సుమారు 2 గంటల పాటు కురిసింది.ఇప్పటికే భారీ వర్షాల వల్ల దాదాపు రైతులకు తీరని నష్టం వాటిల్లగ ఎంతో కొంత చేతికొచ్చే పంటను కాపాడుకోవాలనుకుంటున్న నిత్య వర్షాలు ఏమి లభించకుండా చేస్తున్నాయని రైతులు తీవ్ర నిరాశలో ఉన్నారు.నేటి సంవత్సరం ఏ రైతుకన్నా ఆశించినంత దిగుబడి రావడం కష్టమే కొంత మంది రైతుల సోయా కోతకొచ్చిన కురుస్తున్న వర్షాలతో దిగులుతో ఉండడం తప్ప ఏమి చేయలేని పరిస్థితుల్లో రైతులున్నారు.ఇలాంటి పరిస్థితుల్లో ప్రభుత్వం రైతులను ఆదుకోకపోతే వారి మనుగడ్డ కష్టమే...

## చెక్కుల పంపిణీ



**ప్రజాపక్షం/భీమ్‌గల్ :** మండల కేంద్రంలో 8 మంది సిఎంఆర్‌ఎఫ్ లబ్ధిదారులకు చెక్కులు అందజేశామన్నారు. లబ్ధిదారులు బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి ముత్యాల సునీల్‌కుమార్‌కు కృతజ్ఞతలు తెలిపారు.మండల అధ్యక్షులు బొదిరే స్వామి, పట్టణ అధ్యక్షులు నర్సయ్య, యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు నాగేంద్రబాబు, ఎస్సీసెల్ మండల అధ్యక్షులు అనంతరావు, మాజీ మున్సిపల్ చైర్మన్ మల్లెల లక్ష్మణ్, సుంకరి సురేష్, మహేష్, శ్రీను,దినేష్, రాము,గంగామణి,ఎంకమ్మ,దావీద్,ధనూష్ఉన్నారు.

# జెసిఐ కార్యక్రమాలు భేష్ : వినోద్‌కుమార్




**ప్రజాపక్షం/నిజామాబాద్ :** జెసిఐ కార్యక్రమాలు భేష్ అని జోన్ లెవల్‌తో పాటు జాతీయస్థాయి అవార్డులు పొందటం అభినందనీయమని బీసీటీయు ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు మాడవేడి వినోద్‌కుమార్ అన్నారు. సోమవారం రాత్రి జేసీఐ నిజామాబాద్ ఇందూరు 7వ రోజు వాలిడిక్టరీ వేడుకలు టీఎన్‌జీఓ భవన్‌లో ముగింపు వేడుకలు గౌతమి పెండోటి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో జేసీఐ వారోత్సవాలకు సహకరించిన యోగా మాస్టర్ డాక్టర్ ఐశ్వర్య స్కిల్ డెవలప్‌మెంట్ ట్రేనర్ శ్రీహరిలను సన్మానించారు. ప్రిన్సిపాల్ కల్పన, వీణాలకు బహుమతులు ప్రదానం చేశారు. జేసీఐ వారం రోజుల కార్యక్రమాన్ని విజయవంతం చేయటంలో సహకరించిన ప్రాజెక్టు చైర్మన్లు సభ్యులకు అభినందనలు తెలిపారు. అనంతరం పూర్వ అధ్యక్షులను సత్కరించారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో నృత్యాలు, హాస్య స్కిట్లు, వెంట్రిలాక్విజం, మిమిక్రీ కళాకారుడు శంకర్ ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీసీ ఉపాధ్యాయ టీచర్స యూనియన్ జిల్లా అధ్యక్షులు మాడవేటి వినోద్, గౌరవ అతిథులుగా రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత రాఘవపురాం గోపాలకృష్ణ విశిష్ట అతిథులుగా జోన కోఆర్డినేటర్ జెసిఐ వీక్ నయన్ జిల్కర్, ఫౌండర్ విశ్వతేజాస్, ట్రేనింగ్ కౌన్సిలింగ్ సెంటర్ తిరునగరి శ్రీహరి, అంబం ప్రిన్సిపాల్ రాఘవేందర్ కులకర్ణి విచ్చేసి మాట్లాడారు. సేవ కార్యక్రమాలతో పాటు వ్యక్తిత్వ వికాసం సంబంధించిన కార్యక్రమాలు ఎంతో ప్రాముఖ్యతను సంతరించుకుంటాయన్నారు. జేసీఐలో ఇచ్చే ట్రేనింగ్ యువతకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. జిల్లావ్యాప్తంగా జెసిఐ కార్యక్రమాలు అన్ని వర్గాలకు ఉపయోగపడుతాయన్నారు. జేసిఐ నిజామాబాద్‌ఇదూర్ అధ్యక్షురాలు పెండోటి గౌతమి మాట్లాడుతూ జేసిఐ ద్వారా ఇంత మంచి కార్యక్రమాన్ని చేపట్టే అవకాశం రావటం సంతోషంగా ఉందని, జేసీఐలో చేరి యువత భవిష్యత్తును బంగారు మయం చేసుకోవాలన్నారు. సేవతో పాటు జ్ఞాన సముపార్జనకు జేసీఐకి మించింది ఏది లేదన్నారు. కార్యక్రమంలో ప్రత్యేకాధికారులుగా జోన్ 12 వారోత్సవాల చైర్మన్ రమేష్, కార్యదర్శి జైపాల్, పూర్వ అధ్యక్షులు వడ్డీ శ్రీనివాస్, కోటగిరి చంద్రశేఖర్, పూర్ణచందర్, పెండోటి చంద్రశేఖర్, యాదేశ్‌గౌడ్, మనోజ్‌కుమార్, సభ్యులు వినోద్, తేజస్వి, యశ్వంత్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు రక్తదాన శిబిరం

**ప్రజాపక్షం/బైంసా :** దేశ ప్రధాని నరేంద్రమోదీ జన్మదిన వేడుకలను రేపు ఘనంగా జరుపుకోవాలని అంతటా సేవా కార్యక్రమాలు చేపట్టాలని బిజెపి సేవాపక్వాడ్ జిల్లా కో కన్వీనర్ చిన్నారెడ్డి పిలునిచ్చారు.రేపు బుధవారం బైంసా లోని ఎస్.ఎస్.జిన్నింగ్ ఫ్యాక్టరీలో రక్తదాన శిభిరం ఉంటుందని,కార్యక్రమంలో ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ పాల్గొంటారన్నారు.ఉదయం 10 గంటలకు నిర్వహించే ఈ కార్యక్రమం లో బిజెపి నాయకులు,కార్యకర్తలు అభిమానులు పెద్ద మొత్తం లో పాల్గొనాలని కోరారు.

## తాళ్లరాంపూర్‌లో మళ్లీ తెరపైకి వచ్చిన ఈత చెట్ల వివాదం

**ప్రజాపక్షం/ఆర్మూర్ :** ఏర్గట్ల మండలంలోని తాళ్లరాంపూర్ గ్రామంలో వీడీసీ గౌడ కులస్తుల మధ్య కొన్ని నెలల నుంచి సాగుతున్న ఈతచెట్ల వివాదం మరోసారి తెరపైకి వచ్చింది. కొద్దిరోజుల క్రితం గ్రామంలో అధికారులు చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించటంతో వీడీసీని రద్దు చేస్తున్నట్లు ఆ గ్రామస్తులు ప్రకటించారు. దీంతో వివాదం సద్దుపడినట్లే సద్దుమనిగి మళ్లీ రాజకుంది. సోమవారం ఒక పట్టాదారుడు చెట్టును ధ్వంసం చేయటంతో సమస్య మళ్లీ మొదటికొచ్చి ఉద్రిక్తతకు దారి తీసింది. దీంతో ఆర్మూర్ డివిజన్‌లోని గౌడ కులస్తులు ఆర్మూర్ పట్టణానికి చేరుకుని అంబేడ్కర్‌కు వినతి పత్రం ఇచ్చి అలాగే సబ్‌కలెక్టర్ కార్యాలయానికి నినాదాలు చేసుకుంటూ కాలినడకన వెళ్లి అక్కడున్న అధికారికి వినతిపత్రం సమర్పించారు. దీంతో శాంతి భద్రతల సమస్య వస్తుందని ఆర్మూర్ ఎస్‌హెచ్ఓ సత్యనారాయణ తన బలగాలతో అక్కడికి చేరుకుని గౌడ కులస్తులతో మాట్లాడి సముదాయించారు. ఈనెల 15 నుంచి 21 వరకు 163 సెక్షన్ అమలులో ఉన్నట్లు తెలిసింది. పరిస్థితిత విషమిస్తే టియర్ గ్యాస్ వినియోగానికి వజ్రావాహన్ని కూడా సిద్ధంగా ఉంచినట్లు తెలిసింది.

## మద్యానికి బానిసై ఆత్మహత్య

**ప్రజాపక్షం/లోకేశ్వరం :** మద్యానికి బానిసైన జాగ్దాండే దీనాజీ హద్గాం గ్రామానికి చెందిన దీనాజీ కొంతకాలంగా మద్యనికి బానిసాయి తాగుటకు డబ్బులు లేకపోయే సరికి అతని భార్యను డబ్బులు అడగగా ఆమె ఇవ్వకపోయేసరికి జవితం పై విరక్తి చెంది గద్దెన్న వాగు కాలువపై గుర్తుతెలియని పురోగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. కొడుకు జోగధాండే భోజరాం యొక్క ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపడతామన్నారు.

## బైకు చోరీ కేసులో ఇద్దరు నిందితుల అరెస్టు



**ప్రజాపక్షం/జక్రాన్‌పల్లి :** బైక్ చోరీ కేసులో ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసినట్లు ఎస్సై ఎండి.మాలిక్ రహమాన్ వెల్లడించారు. మంగళవారం ఉదయం గాంధీనగర్ వద్ద సిబ్బందితో కలిసి వాహనాలు తనిఖీ చేస్తుండగా ఇద్దరు వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపించటంతో వారిని పట్టుకుని విచారించగా వారి వద్దనున్న బైకు గురించి విచారించగా ఆగస్టు 18న జక్రాన్‌పల్లి బస్టాండ్ వద్ద నుండి బైక్ దొంగతనం చేసినట్లు ఒప్పుకున్నారని వారిని అరెస్ట్ చేసి పోలీస్‌స్టేషన్కు తీసుకవచ్చి తదుపరి చర్యల నిమిత్తం కోర్టులో హాజరుపర్చినట్లు తెలిపారు. వాహనదారులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని మండలంలో ప్రజలు ఎక్కువ రోజులు ఇంటికి తాళం వేసి వేరే ఊరికి వెళుతున్నట్లయితే పోలీసులకు ఇన్ఫార్మేషన్ ఇవ్వాలని తెలిపారు. గ్రామంలో అనుమానాస్పదంగా కనిపిస్తే పోలీస్‌స్టేషన్ సిబ్బందికి సమాచారం అందించాలని తెలిపారు.

## ఉత్తమ ఉపాధ్యాయురాలిగా ప్రణయశీల

**ప్రజాపక్షం/ఖానాపూర్ రూరల్ :** నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలం బాధనకుర్తిలోని ఎంపీయుపీఎస్ పాఠశాలలో ఎస్జీటీగా విధులు నిర్వర్తిస్తున్న ప్రణయశీల జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపికయ్యారు.వినూత్న బోధన పద్ధతుల్లో బోధిస్తూ విద్యార్థులో అభ్యున్నతికి కృషికి ప్రణయశీల జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపికయ్యారు.విద్యార్థుల్లో నైపుణ్యాలను వెలికి తీసేందుకు ఆమె చేస్తున్న కృషికి,ఉపాధ్యాయ వృత్తిలో నిబద్ధతను గుర్తించి ప్రణయశీల జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకుంటున్నారని తోటి ఉపాధ్యాయులుతెలిపారు.ఆమెకుతోటిఉపాధ్యాయులు, గ్రామస్థులు, అభినందనలు తెలిపారు.

## ఆర్మూర్ గ్రీన్ ఆధ్వర్యంలో టీచర్స్‌డే





**ప్రజాపక్షం/ఆర్మూర్:** ఆర్మూర్‌లో లయన్స్‌క్లబ్ ఆఫ్ ఆర్మూర్ గ్రీన్ ఆధ్వర్యంలో టీచర్స్ డే ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రోగ్రాం చైర్మన్‌గా జెంటిల్ కిడ్స్ ప్రకాష్ నిర్వహించారు. ముఖ్యఅతిథి రీజినల్ చైర్మన్ రాజన్న, క్లబ్ ఆఫ్ ఆర్మూర్ గ్రీన్ అధ్యక్షులు ఆకుల రాజు మాట్లాడుతూ మొదటి ఉప రాష్ట్రపతి, రెండవ రాష్ట్రపతి అయిన డాక్టర్ సర్వేపలి లరాధాకృష్ణ జన్మదినం సందర్భంగా ఈ టీచర్స్ డేని నిర్వహించటం జరుగుతుందని విద్యార్థుల భవిష్యత్తు తీర్చిదిద్దడానికి తమ జీవితాలను అంకితం చేసిన ఉపాధ్యాయులను సన్మానించడం గర్వకారణమన్నారు. కార్యకరమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ ఆర్మూర్ గ్రీన్ సెక్రటరీ లీడర్ శ్రీనివాస్, ట్రెజరర్ గోపికృష్ణ, ప్రతినిధులు డికె.రాజేష్, చేపూర్ గణేష్, పొల్కం వేణు, రామకృష్ణ, బారడ్ బాలాజీరావు, కుంట నరేందర్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## సమావేశం


**ప్రజాపక్షం/భీమ్‌గల్:** వేల్పూర్ మండల కేంద్రంలోని బ్లూమింగ్ బర్డ్స్ స్కూల్‌లో ట్రస్మా ఆర్మూర్ డివిజన్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ట్రస్మా జిల్లా కన్వీనర్ రాజు ఆర్మూర్ నూతన కార్యవర్గం ప్రకటించారు. డివిజన్ అధ్యక్షులుగా జక్రాన్‌పల్లి సరస్వతి స్కూల్ కరస్పాండెంట్ బొడ్డుల చక్రపాణి, ప్రధాన కార్యదర్శిగా పడకల్ భాను స్కూల్ మంద ప్రభాకర్, కోశాధికారిగా భీమ్‌గల్ శారదాశ్రమం పీరి గంగాధర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. పాఠశాలల కరస్పాండెంట్లు, జిల్లా ఉపాధ్యక్షులు పుచ్చుల రమేష్ పాల్గొన్నారు.

## నేడు ప్రజాపాలన దినోత్సవం ఏర్పాట్లు



**ప్రజాపక్షం / నిజామాబాద్ అర్బన్ :** నేడు జరగనున్న తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకల నిర్వహణలో భాగంగా జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేస్తున్న ఏర్పాట్లను కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డితో కలిసి పోలీసు కమిషనర్ పి. సాయి చైతన్య క్షుణ్ణంగా పర్యవేక్షించారు. సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## 9 గేట్ల ద్వారా నిజాంసాగర్ నీరు విడుదల



**ప్రజాపక్షం/నిజాంసాగర్:** ఉమ్మడి జిల్లా వరప్రదాయిని అయిన నిజాంసాగర్ ప్రాజెక్టు ఎగువప్రాంతం నుండి వస్తున్న భారీ వరదల కారణంగా ప్రాజెక్టు 9 గేట్లు ఎత్తివేసి 61,542 క్యూసెక్కుల నీటిని మాంజీరాలోకి వదిలిపెడుతున్నట్లు ప్రాజెక్టు అధికారులు పేర్కొన్నారు. ప్రధాన పంటకాలువ ద్వారా 1000 క్యూసెక్కుల నీరు వదిలిపెడుతుండగా 9 గేట్ల ద్వారా వదులుతున్న నీటితో కలుపుకుని మొత్తం 62,542 క్యూసెక్కుల నీరు దిగువకు విడుదల చేస్తున్నామని అధికారులు వెళ్ళడించారు. నిజాంసాగర్ ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 1405.00 అడుగులు, 17.802 టీఎంసీలకు గాను ప్రస్థుతం 1404.81 అడుగులు, 17.528 టీఎంసీల నీటి నిల్వతో కొనసాగుతుందని పేర్కొన్నారు.

## మృతుల కుటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శ

**ప్రజాపక్షం/పిట్లం:** పిట్లం మండలంలోని హస్నాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ యువనాయకుడు భాస్కర్‌యాదవ్ మాతృమూర్తి గత కొన్ని రోజుల క్రీతం మరణించారు. అదేగ్రామానికి చెందిన యువకుడు శివకుమార్ రోడ్డు ప్రమాదంలో మరణించాడు. మండలంలోని చిన్నకొడప్‌గల్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుండారెడ్డి గత కొన్ని రోజుల క్రీతం మృతిచెందాడు. ఈ విషయం తెలుసుకున్న జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంతారావు స్థానిక నాయకులతో కలిసి మంగళవారం మృతుల కుటుంబాలను కలిసి వారికి ధైర్యాన్నిచ్చారు. మృతుల చిత్రపఠాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ధైర్యాన్నిచ్చి ఎలాంటి విపత్కర సమయంలోనైనా తనను సంప్రదించవచ్చునని, తాను ఎల్లవేళలా అండగా ఉంటానని వారికి భరోసానిచ్చారు. ఎమ్మెల్యే వెంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జంబిగె హన్మండ్లు, విండో చైర్మెన్ శపథంరెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ కృష్ణారెడ్డి, గోపాల్‌రెడ్డి, బుర్రెం బాల్‌రాజ్ తదితరులు ఉన్నారు.

## 27న రాష్ట్ర రెండవ మహాసభలు

**ప్రజాపక్షం/పిట్లం:** వ్యవసాయ మార్కెట్ హమాలీ దడ్వాయి వర్కర్స్ యూనియన్ ఏఐటీయుసి రాష్ట్ర రెండవ మహాసభలను విజయవంతం చేయాలని ఏఐటీయుసి జిల్లా అధ్యక్షుడు బుర్రెం బాల్‌రాజ్ పిలుపునిచ్చారు. ఆయన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ ఈనెల 27న ఉమ్మడి నిజామాబాద్ జ ఇల్లాలో హమాలీ, దడ్వాయి, స్వీపర్ల సభను కార్మికులందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కేంద్రం తెచ్చిన 3 నల్ల చట్టాలను రద్దు చేయాలన్న ఉద్దేశ్యంతో భూమిని నమ్ముకుని బ్రతుకుతున్న రైతాంగం, కార్మికులకు ఈ నల్ల చట్టాలు తీవ్ర నష్టం చేస్తాయని వారు వాపోయారు. అందువలన నల్ల చట్టాలను రద్దు చేయాలని చేపడుతున్న ఈ మహాసభలను విజయవంతం చేయాలని కోరారు. ఈ చట్టాల వలన రైతులకు ఒరిగేదేమీ లేదని, ఇది కేవలం కార్పోరేట్ సంస్థలకే ఉపయోగపడుతుందన్నారు.